# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కడప మంగళవారం 21 నవంబరు 2023


## రైతులకు ప్రయోజనం చేకూర్చడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి





ప్రొద్దుటూరు నవంబర్ 20 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు నియోజకవర్గం లోని ప్రొద్దుటూరు రాజుపాలెం మండలాల పరిధిలోని గ్రామాల రైతులకు ప్రయోజనాం చేకూర్చడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు సోమవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహ ఆవరణలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వర్ష భావం కారణంగా ప్రొద్దుటూరు రాజుపాలెం మండలాలలోని గ్రామాల పరిధిలో సాగుచేసిన పంట పొలాలు వర్షాభావం కారణంగా నీరు లేక ఎండిపోతున్నాయని రైతుల ఆవేదనను తీసుకువెళ్లగా అర్థం చేసుకున్న జిల్లా కలెక్టర్ మైలవరం నుండి సాగునీటిని ఉపకాల్వల ద్వారా రెండు మండలాలలోని గ్రామ పొలాలకు సాగునీరు అందించిన జిల్లా కలెక్టర్కు కృతజ్ఞతలు తెలిపేందుకు రైతులతో కలిసి కడపకు తరలి వెళు తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే వర్షాలు రాని సమయంలో నే కాకుండా ప్రతి సంవత్సరం ప్రొద్దుటూరు రాజుపాలెం మండలాలలో రెండు పంటలు పండించుకునేందుకు మైలవరం నుండి సాగునీరు అందించే విధంగా జీవోను జారీచేయాలని జిల్లా కలెక్టర్ ను కోరుతామని తెలిపారు అలాగే రెండు మండలాల పరిధిలో పంట పొలాలకు రోడ్డు కనెక్టివిటీ లేని కారణంగా రైతులు ఎంతో ఇబ్బంది ఎదుర్కొంటున్నారని తెలిపారు ఈ ఇబ్బందులను అధిగమించేందుకు ఉపకాల్వల పక్కనే దారిని ఏర్పాటు చేసుకునేందుకు నిధులు మంజూరు చేయాలని కోరుతామన్నారు. ఉపకాల్వల పక్కనే మెటల్ రోడ్డుకు అధికారులు అంచనా ప్రకారం ఏడు కోట్ల యాభై లక్షలు అవుతుందని తక్షణమే దారి నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను అభ్యర్థిస్తామన్నారు. కార్యక్రమంలో వైసిపి రైతు నాయకులు వెలవలి నరసింహారెడ్డి మార్తల ఓబులరెడ్డి తొన్నదిన్నె రాజారెడ్డి కౌన్సిలర్ వరకుటి ఓబులరెడ్డి కాకర్ల నాగ శేషారెడ్డి మరియు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

**సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్**

వైసిపి ప్రభుత్వం రైతుల పక్షపాతిగా కొనసాగుతుందని అందులో భాగంగా ప్రొద్దుటూరు నియోజకవర్గం లోని రైతాంగానికి ప్రయోజనం చేకూర్చేందుకు ప్రతి సంవత్సరం రెండు గంటలకు సాగునీరు అందించాలని స్థానిక ఎమ్మెల్యే రాచమల్లి శివప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేయగా స్పందించిన కలెక్టర్ పై అంశానికి సంబంధించి జీవో తీసుకువస్తానని హామీ ఇచ్చినట్లు తెలిసింది అలాగే మిగిలిన అంశాలకు కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు వైసిపి వర్గాలు స్పష్టం చేశాయి.

## హరహర మహాదేవ శంభోశంకరా... శివాలయాలకు కార్తీక శోభపోటెత్తిన భక్తజనం

రాజంపేట అర్బన్, నవంబరు 20 ప్రభాతవార్త

పవిత్ర కార్తీక మాసం మొదటి సోమవారం శివనామస్మరణతో శివాలయాలు మారుమ్రోగాయి. తెల్లవారుజామునుంచే శివాలయాలు మహిళా భక్తులతో, కార్తీక దీపాలతో కళకళలాడాయి. శివాలయాలకు భక్తులు పోటెత్తారు. రాత్రి కూడా శివాలయాలు భక్తులతో కిక్కిరిశాయి. పురాతన అగస్తీశ్వర ఆలయంలోను, అత్తిరాల త్రేతేశ్వరస్వామి ఆలయంలోను ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేలాది భక్తులు తరలివచ్చారు. రాజంపేట పట్టణంలోని ప్రధాన రహదారిలో ఉన్న శివాలయంలో ఉజ్జయిని మహంకాళేశ్వరునిగా భక్తులకు స్వామి దర్శనమిచ్చారు. పర్వతవర్ధినిదేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అలాగే మందపల్లె, సిద్దులపల్లె, ఇందిరమ కాలనిల్లో కార్తీకమాస వేడుకలు ఘనంగా జరిగాయి.



## 23న బస్సు యాత్రను జయప్రదం చేయండి

### - ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా, మేయర్ సురేష్‌బాబు

కడప కార్పొరేషన్, నవంబరు 20, ప్రభాతవార్త: భారతదేశంలోనే ఏ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఏపీలో జగన్ ప్రభుత్వం సామాజిక న్యాయం చేస్తోందని ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా, మేయర్ సురేష్‌బాబు, జడ్పీచైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిలు అన్నారు. ఈనెల 23న కడప ఏడురోడ్ల కూడలిలో జరగనున్న సామాజిక సాధికారత బస్సు యాత్రను విజయవంతం చేయాల్సిందిగా ప్రజలకు పిలుపునిచ్చారు. కడపలో సోమవారం డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ కులాలు, మతాలు చూడకుండా అన్ని వర్గాల ప్రజలకు పదవులు కట్టబెట్టిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. గత తెదేపా ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు ఆసరా పేరుతో కులవృత్తుల వారికి సంబంధించిన కులవృత్తుల పరికరాలు ఇచ్చి కులవృత్తుల్లోనే మగ్గాలను కోరుకున్నారని పేర్కొన్నారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలనే ఉద్దేశంతో ఫీజు రీఎంబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ అనేక సౌకర్యాలు కల్పించి వారి చదువుకు తోడ్పడ్డారని తెలిపారు. ఆయన తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఒక అడుగు ముందుకేసి చదువుకు కావాల్సిన అమ్మఒడి, విద్యా కానుక, విద్యా దీవెన, వసతి దీవెన తదితర పథకాలతో పిల్లల చదువుకు ఏర్పాటు చేశారని తెలిపారు. మళ్లీ జగన్ సీఎం కావాలనే ఉద్దేశంతో సామాజిక మంత్రులు నాయకులు అందరూ కలిసి కట్టుగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మన్ పులి సునీల్‌కుమార్, టీటీడీ బోర్డు మెంబర్ యానాదయ్య, వేర్‌హౌస్ ఛైర్మన్ కరీముల్లా, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు వినోద్‌కుమార్, జయచంద్రారెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## బిజెపి జిల్లా కార్యదర్శిగా నరేంద్రరాజు



రాజంపేట అర్బన్, నవంబరు 20 ప్రభాతవార్త భారతీయ జనతాపార్టీ జిల్లా కార్యదర్శిగా సమ్మెట నరేంద్రరాజును నియమిస్తూ జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ ఉత్తర్వులు జారీ చేశారు. నరేంద్ర ఆర్ఎస్ఎస్‌లోను, నెహ్రూ యువ కేంద్రంలోను క్రియాశీలకంగా పనిచేశారు. దీంతో నరేంద్రను ఈ పదవి వరించింది. తనపై నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు నరేంద్రరాజుకృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్నివమ్ము చేయకుండా పని చేస్తామన్నారు. నరేంద్ర నియామకం పట్ల పలువురు బిజెపి నేతలు వేర్వేరు ప్రకటనల్లో హర్షం వ్యక్తం చేశారు.

## అన్నమయ్య వరద బాధితులకు సత్వరం న్యాయం చేయాలి

### జనసేన నియోజకవర్గ నేత అతికారి దినేష్



రాజంపేట అర్బన్, నవంబరు 20 ప్రభాతవార్త అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్‌డ్యాం కొట్టుకుపోయి రెండేళ్లు కావస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం వరద బాధితులనుఆదుకోవడంలోవిఫలమైందని నియోజకవర్గ జనసేన నేత అతికారి దినేష్ ధ్వజమెత్తారు.

## గర్భవతులకు, బాలింతలకు సేఫ్‌యాప్ రద్దు చేయాలి రాజంపేటలో ధర్నా

రాజంపేట అర్బన్, నవంబరు 20 ప్రభాతవార్త గర్భవతులకు, బాలింతలకు అంగన్వాడి కేంద్రాల్లో అమలు చేస్తున్న సేఫ్ యాప్‌ను తక్షణం రద్దు చేయాలని ఎపి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు డిమాండ్ చేసింది. ఈ మేరకు స్థానిక సిడిపిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నేత రవికుమార్, ఎస్ఎఫ్ఐ నేత సర్వేపల్లి నరసింహ, విజయ, ఈశ్వరమ్మ, శివరంజని, అమరావతి, మమత, లావణ్య, వనిత, సునీత, ఇంద్రావతి, ఇందుమతి తదితరులు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్‌మెంటు కేసులో చంద్రబాబుకు బెయిల్ మంజూరు

### హర్షం వ్యక్తం చేసిన తెదేపా జాతీయనేత నల్లారి...



పీలేరు, నవంబరు 20 ప్రభాతవార్తః స్కిల్ డెవలప్‌మెంటు ప్రాజెక్టు కేసులో తెదేపా అధినేత చంద్రబాబుకు పూర్తి స్థాయిలో బెయిల్ మంజూరు చేసినట్లు హైకోర్టు తెలిపిందని తెదేపా జాతీయ నేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కలికిరి మండలంలోని చెరువుముందరపల్లెలోబాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో తెదేపా జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఇప్పటికే మెడికల్ గ్రౌండ్స్ పై నాలుగు వారాల మధ్యంతర బెయిల్‌పై ఉన్నారని ఇప్పుడు పూర్తిస్థాయిలో బెయిల్ షరతులు లేవని తెలిపారు.

. ఈకార్యక్రమంలో తెదేపా, జనసేన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. ఫోటోరైటప్ః బాబుషూరిటీ- భవిష్యత్తుకు గారెంటీ కార్యక్రమంలో మాట్లాడుతున్న జాతీయ ప్రధాన

## నిజం గెలిచించి... చంద్రబాబు నిజాయితికి విజయం దక్కింది

### టిడిపి జిల్లా అధ్యక్షులు జగన్‌మోహన్‌రాజు

ఓటమి భయంతోనే జగన్‌మోహన్‌రెడ్డి తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు బనాయించినా అంతిమంగా నిజాయితి గెలిచిందని, నిజం బహిర్గతమైందని అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు అన్నారు. చంద్రబాబుకు షరతులు లేకుండా రాష్ట్ర హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో రాజంపేటలో తెలుగు తమ్ముళ్లు సంబరాలు చేశారు. స్థానిక ఆర్ఎస్ రోడ్డులోని క్యాంపు కార్యాలయంలో జగన్‌రాజు మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఎలాంటి ఆధారాలు లేవని కోర్టు స ్పష్టం చేసిందని పేర్కొన్నారు. జగన్‌కు సిగ్గు ఉంటే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా కోర్టులో జగన్‌కు శిక్ష పడడం ఖాయమన్నారు. రాష్ట్రంలో వైసిపి కనుమరుగయ్యేందుకు సమయం దగ్గర పడిందన్నారు. చంద్రబాబుకు బెయిల్ రావడం పట్ల జగన్‌రాజు హర్షం వ్యక్తం చేశారు. కడిగిన ముత్యంలా తమ అధినేత బయటకు వచ్చారని సంతోషం వ్యక్తం చేశారు. నిజం నిజమైందని పేర్కొన్నారు. నియంత జగన్ గద్దె దిగడం ఖాయమని అన్నారు. ప్రజా క్షేత్రంలో ప్రజలే జగన్‌కు తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. సమాశంలో తెలుగు మహిళా మాజీ జిల్లా అధ్యక్షురాలు కుసుమకుమారి, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కె.సుబ్రమణ్యంనాయుడు, శవనవారిపల్లె సర్పంచ్ కోటయ్యనాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

బత్యాల ఆధ్వర్యంలో...

చంద్రబాబుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన వెంటనే అసెంబ్లి ఇన్‌ఛార్జి చెంగల్‌రాయుడు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పెద్దఎత్తున జాతీయ రహదారిలోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్దకు చేరుకుని బాణాసంచ పేల్చి హర్షం వ్యక్తం చేశారు. న్యాయమే గెలిచిందంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దగ్గుపాటి మణి, బాసినేని వెంకటేశ్వర్లు, మిరియాల జ్యోతి, అబూబకర్, పొందూరు



కొండయ్యనాయుడు, ఇడిమడకల కుమార్, మేడికొండ కుమార్, మందా శ్రీనివాసులు, రామ్‌నగర్ నరసింహ, గుడారు సుబ్రమణ్యం, మేదా నరసింహ, మనుబోలు వెంకటేశ్వర్లు, టిఎన్ఎస్ఎఫ్ వేణు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

ప్రొద్దుటూరు నవంబర్ 20 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన భూ యాజమాన్య హక్కు చట్టం 2022ను వ్యతిరేకిస్తూ ప్రొద్దుటూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన ర్యాలీ చేపట్టారు. ప్రొద్దుటూరు కోర్టు నుండి రాజీవ్ సర్కిల్ మీదుగా శివాలయం వరకు ర్యాలీ కొనసాగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోర్టు పరిధిలో పరిస్థితిలో పరిష్కరించుకోవాల్సిన సమస్యలను రెవెన్యూ శాఖకు బదిలీ చేయడం సమంజసం కాదన్నారు. తక్షణమే ఆ నిర్ణయాన్ని రద్దు చేయాలని చేశారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రెడ్డి మారుతి ప్రసాద్ కార్యదర్శి వరదరాజులు అడ్వకేట్లు పి సుబ్రహ్మణ్యం, ఇవి సుధాకర్ రెడ్డి మార్తల సుధాకర్ రెడ్డి, కొండారెడ్డి, దాదా పీర్, మల్లెల లక్ష్మీ ప్రసన్న, సివి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన జగన్

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు నవంబర్ 20 ప్రభాతవార్త

నాడు ప్రతిపక్ష నేతగా చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని సీఎం జగన్మోహన్ రెడ్డి తూచా తప్పక అమలు చేశారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఒకటవ వార్డు బొల్లవరం సచివాలయంలో రాష్ట్ర వైసీపీ అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మరో నాలుగు మాసాలలో ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజల భవిష్యత్తు, పేదరిక నిర్మూలన రాష్ట్ర అభివృద్ధిపై సరైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ప్రజలకు ఉందన్నారు ఏ రాజకీయ పార్టీ అయినా ఐదు సంవత్సరాల తర్వాత ఓటు అడిగింది వస్తారని కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిత్యం ప్రజలతో మమేకమై అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి తీరును తెలుసుకుంటూనే ఉందన్నారు 2019లో జగన్ ను నమ్మి ఓటేసిన ప్రజలకు తాను ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని అడిగి తెలుసు కోవడమే ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను మోసం చేసిన వైనం, తూచా తప్పక అమలు చేసిన వైసిపి ప్రభుత్వానికి గల వ్యత్యాసం తెలుసుకోవాలన్నారు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామని బోర్డుపై ప్రదర్శించడం చరిత్రలో ఎన్నడూ చూడలేదన్నారు అది ఒక జగన్మోహన్రెడ్డికే సాధ్యమని తెలిపారు ప్రొద్దుటూరు నియోజకవర్గంలో మహిళల





ఆత్మగౌరాన్ని కాపాడుకునే దిశగా మహిళలకు నేరుగా 1314 ఓట్లు నగదు జమ చేశారన్నారు నియోజకవర్గంలో అభివృద్ధి ఇప్పటికే 600 కోట్లు నిధులు మంజూరు చేశారని ప్రొద్దుటూరు పురపాలక సంఘం ద్వారా వంద కోట్లు తో మౌలిక వసతులు కల్పించామన్నారు 150 కోట్లతో త్రాగునీరు అందించేందుకు అమృత పథకాన్ని పూర్తిచేసి ప్రజలకు అంకితం చేశామన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ద్వారా మీకు మేలు జరిగి ఉంటేనే తిరిగి వైసిపికి ఓటు వేసి జగన్ ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు వైసిపి అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి మాట్లాడుతూ పురపాలక సంఘం పరిధిలోని ఒకటవ వార్డుకే సంక్షేమం అభివృద్ధి 34 కోట్లు అందించారన్నారు ఈ ప్రభుత్వంలో ప్రజలకు లబ్ధి చేకూరు ఉంటేనే తిరిగి ఓటు వేయాలని చెప్పే ధైర్యం జగన్ కి ఉందన్నారు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నేతృత్వంలో ప్రొద్దుటూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తోందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, కౌన్సిలర్ పందిటి సరోజమ్మ, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగశేషారెడ్డి, వైసీపీ పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు, మాజీ కౌన్సిలర్ సౌరి సుభాష్ రెడ్డి, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ గోనా ప్రభాకర్ రెడ్డి మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భక్తులతో పోటెత్తిన శివాలయాలు

చిట్వేలి, నవంబరు 20 ప్రభాతవార్త

కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా శివనామస్మరణతో శివాలయాలు పోటెత్తాయి. చిట్వేలి శ్రీ శ్యామలాంబ సమేత శ్రీ సోమేశ్వరస్వామి ఆలయంలో కార్తీక మాసోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్తీక మాసోత్సవాల నిర్వహణకు కార్యనిర్వాహకులు ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సమస్యలను పరిష్కరించండి

చిట్వేలి, నవంబరు 20 ప్రభాతవార్త

అంగన్వాడి కార్యకర్తల సమస్యలు వెంటనే పరిష్కరించాలని మండల అంగన్వాడి కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం చిట్వేలిలోని సిడిపిఒ కార్యాలయంలో అంగన్వాడి కార్యకర్తలు వినతిపత్రం అందించారు. తమ సమస్యలకు పరిష్కారం ఇవ్వకపోతే డిసెంబరు 8 నుండి సమ్మె చేపడతామని వాళ్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 6.50 లక్షల సిసి కెమెరాలను వితరణ చేసిన ధ్వజారెడ్డి, సాయిలు ప్రమాదాలను అరికట్టేందుకే ప్రజలు హర్షం

రైల్వేకోడూరు రూరల్, నవంబరు 20 ప్రభాతవార్త రైల్వేకోడూరు మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా సిసి కెమెరాలు పనిచేయకుండా ఉండడంతో పలురకాల దొంగతనాలు, ప్రమాదాలు జరుగుతున్న సందర్భంలో ఎట్టకేలకు వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయిలు, ప్రజా శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని వీరిరువురు సొంత నిధులను కేటాయించి 6.50 లక్షల విలువ చేసే కెమెరాలను స్థానిక పోలీసుస్టేషన్‌లో సిఐ మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ-2 వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, బత్తల సుబ్రమణ్యం, రవూఫ్‌తో పాటు వైసిపికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన గ్రంథాలయ వార్షికోత్సవం

### చిన్నారులకు బహుమతులు అందజేసిన తోట సాయి

రైల్వేకోడూరు రూరల్, నవంబరు 20 ప్రభాతవార్త రైల్వేకోడూరు పట్టణంలోని గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి శ్రీనివాసులు, సర్పంచ్ శివయ్య, రమేష్, నాగేంద్ర, మందపాటి శంకరయ్య, ఆంజనేయులు, విశ్రాంత ఉపాధ్యాయులు సుబ్రమణ్యంశర్మ తదితరులు పాల్గొని బహుమతులను అందజేశారు.

## నగరంలో జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ సుడిగాలి పర్యటన

- పెద్దదర్గా ఉరుసు నేపథ్యంలో భద్రతా చర్యలపై సమావేశం
- పోలీసు అధికారులకు దిశా నిర్దేశం చేసిన ఎస్పీ

కడప క్రైం, నవంబరు 20, ప్రభాతవార్త: నగరంలోని ప్రఖ్యాత పెద్ద దర్గా ఉరుసు నేపథ్యంలో నగరానికి పెద్దఎత్తున భక్తులు రావడంతో జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ సోమవారం విస్తృతంగా పర్యటించారు. ఉరుసు ఉత్సవాల సందర్భంగా మెరవణి ఊరేగింపు జరిగే ప్రాంతాల్లోని వివిధ కూడళ్లలో మరమ్మతు పనులు జరుగుతున్న నేపథ్యంలో ప్రజల రక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై పోలీసు అధికారులకు, దర్గా ప్రజా ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. మెరవణి ఊరేగింపు జరిగే రూట్‌లను పరిశీలించారు. పెద్దదర్గా నుంచి మాసాపేట సర్కిల్ వద్ద ఉన్న చిన్న దర్గా, మాచుపల్లి బస్టాండు, ఆకులవీధి, 7రోడ్లు, గోకుల్ సర్కిల్, పాత వన్‌టౌన్, బీకేఎంస్ట్రీట్, మండీబజార్, బళ్లారి రోడ్డులను పరిశీలించి చేపట్టాల్సిన భద్రతా చర్యలపై పోలీసు అధికారులకు సూచనలు చేశారు. దర్గా ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. కాలువల నిర్మాణం జరుగుతున్న ప్రాంతాల్లో దర్గా సందర్శనకు వచ్చే వారు ప్రమాదాల బారిన పడకుండా విధుల్లో ఉండే పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అనంతరం పెద్దదర్గా ఉరుసు సందర్భంగా చేపట్టాల్సిన బందోబస్తు ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ కడప టుటౌన్ పోలీసు స్టేషన్‌లో కడప నగరంలోని పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడప డీఎస్పీ ఎండీ షరీఫ్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## శివనామస్మరణతో మారుమ్రోగిన భుజంగేశ్వర దేవాలయం ఏర్పాట్లను బేషుగ్గా నిర్వహించిన ఛైర్మన్ పోకల సుబ్బరాయుడు

### 2 వేల మందికి అల్పాహారం విందు ఏర్పాటు చేసిన గంగాధర్‌రెడ్డి

రైల్వేకోడూరు రూరల్, నవంబరు 20 ప్రభాతవార్త రైల్వేకోడూరు పట్టణంలో సోమవారం కోడూరు నడిబొడ్డున ఉన్న శ్రీ భుజంగేశ్వర దేవాలయంలో కార్తీక సోమవారం మహోత్సవాన్ని ఛైర్మన్ పోకల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం తెల్లవారుజామునుండే భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేసి అత్యంత విలువైన విద్యుత్తు అలంకరణ అందరిని అబ్బురపరిచే విధంగా నిర్వహించారు. భక్తులకు క్యూ పద్ధతిని ఏర్పాటు చేసి చక్కటి బఆరికేడ్‌లను ఏర్పాటు చేశారు. రైల్వేకోడూరు మండలంలో ఉన్న ఎంతోమంది మహిళలు శివాలయంలో పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా భక్తులకు కౌలూరి గంగాధర్‌రెడ్డి 2 వేల మందికి అల్పాహార విందును ఏర్పాటు చేశారు. ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన పోకల సుబ్బరాయుడు, కుమారులు దేవాలయాన్ని అలంకరింపజేసి వచ్చిన భక్తులు ఆలయ ఏర్పాట్ల పట్ల ఛైర్మన్ కుటుంబాన్ని అభినందిస్తున్నారు.



## భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షుడు రామచంద్రయాదవ్

24గంటల్లో అవినీతి చేయలేదని ప్రయాణం చేస్తే వైకాపా జెండా పడతా

- వైకాపా అధినేత నుండి కార్యకర్త వరకు రాష్ట్రం లూటీ
- తండ్రి మీద చేయి చేసుకున్న ఘనత జగన్‌దే
- జగన్ ఆగడాలతో పక్క రాష్ట్రంలో తలదాచుకున్న తల్లి, చెల్లి
- అధికారం కోసం బాబాయ్ వివేకాను అంతమొందించిన వైనం
- పులివెందుల నుండే జగన్ అవినీతి పోరాటంపై తొలి అడుగు
- భారతీయ చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్

పులివెందుల, నవంబర్ 20, ప్రభాతవార్త ః వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారాన్ని ఉపయోగించి అవినీతి చేయలేదని 24గంటల్లోగా తనకు ఇష్టమైన చోట చర్చిలో తాను నమ్మే యేసుప్రభు మీద ప్రమాణం చేస్తే రాజకీయాల నుండి విరమించి వైకాపా జెండా పట్టుకుని జగన్ వెంట నడుస్తానని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుండి రాష్ట్రంతో రైతాంగం, యువత, మహిళ, ఇలా ఏ వర్గానికి కూడా మంచి చేయకపోగా రాష్ట్రాన్ని జగన్‌మోహన్‌రెడ్డి నుంచి కార్యకర్త వరకు లక్ష అరవై ఐదు వేల కోట్ల రూపాయలను దోపిడీ చేశారని భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షుడు బి.రామచంద్ర యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎస్పైతో మాట్లాడుతూ మద్యం తయారీ కంపెనీ డిస్ట్రిబ్యూటర్ల కమీషన్లు, తదితర అంశాలతో 50వేల కోట్లు, కృష్ణపట ్నం, గన్నవరం పోర్టుల ద్వారా గంజాయి, గుట్కా, అనధికారిక బాక్సైడ్ తరలింపు వంటి వాటి ద్వారా ఐదు వేల కోట్లు, బాక్సైట్, గ్రానైటు ఖనిజాల అక్రమ తరలింపు ద్వారా 30వేల కోట్ల రూపాయలు, ఇసుక తరలింపు ద్వారా రూ.12వేల కోట్లు, విద్యుత్ కొనుగోలు ఒప్పందాల ద్వారా 10వేల కోట్లు, ఎర్రచందనం అక్రమ రవాణా ద్వారా రూ.15వేల కోట్లు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో 9వేలకోట్లు, సినిమా పరిశ్రమ నుండి 2వేల కోట్లు, పారిశ్రామిక మామూలు చుక్కల భూముల ద్వారా 20వేల కోట్లు, డైరీలను అమూల్‌కు అప్పుచెప్పడం, విద్యారంగంలో కంటెంట్ బైజూస్‌కు ఇవ్వడం ద్వారా ప్రభుత్వ రంగ సంస్థలకు కార్పొరేట్‌ను అందించడం ద్వారా రెండు వేల కోట్లు, ఇలా రాష్ట్ర వ్యాప్తంగా తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని నాలుగున్నర సంవత్సరాలలో ఒక లక్ష అరవై ఐదు వేల కోట్ల రూపాయలు అవినీతి చేశారని, కాబట్టి జగన్‌పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని, చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. అవినీతి చేస్తే ఎంతటి వారైనా చట్టం విడిచి పెట్టదని ప్రజలకు వ్యవస్థలపైన నమ్మకం కలిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు

## నారాయణరెడ్డిగారిపల్లె జగనన్న కాలనీని ఆదర్శ టౌన్‌షిప్‌గా అభివృద్ధి- ఎమ్మెల్యే, కలెక్టర్

రాయచోటి, నవంబరు 20, ప్రభాతవార్త: రాయచోటి పట్టణ పేదల కోసం నిర్మాణమవుతున్న నారాయణగారిరెడ్డిపల్లె జగనన్న కాలనీని ఆదర్శ టౌన్‌షిప్‌గా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, కలెక్టర్ గిరీషలు అన్నారు. సోమవారం నారాయణరెడ్డిగారిపల్లె జగనన్న కాలనీలో 33/11 కేవీ సబ్ స్టేషన్ ప్రారంభంలో జేసీ పర్హాన్ అహమ్మద్, మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషా, డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీపీ ఆవుల నాగశ్రీలక్ష్మి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు చిదంబర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ గొర్ల ఉపేంద్రారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ సేర్, వెంకటరామిరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణారెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే కలెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్ నాలుగున్నరేళ్ల పాలనలో పట్టణంతో పాటు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. గతంలో వ్యవసాయ సర్వీసుల ట్రాన్స్‌ఫార్మర్ల కోసం ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఆయన గుర్తు చేశారు. ఈ పాలనలో అన్ని రంగాలలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. సంబేపల్లెను కరవు మండలంగా ప్రకటించడానికి కృషి చేస్తామన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న కాలనీ వాసుల సౌకర్యార్థం త్వరితగతిన విద్యుత్తు సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి కావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## స్పందన అర్జీలను నిర్లక్ష్యం చేయరాదు

### – జేసీ ఫర్హాన్ అహమ్మద్ ఖాన్

రాయచోటి, నవంబరు 20, ప్రభాతవార్త: స్పందన అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా గడువు లోపు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జేసీ ఫర్హాన్ అహమ్మద్‌ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం ఎనిర్వహించారు. అంర్జీల స్వీకరణలో జేసీతో పాటు కేఆర్ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీలేఖ, డీఆర్వో సత్యనారాయణ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డుల ఏడీ జయరాజ్, డీఆర్ డీఏ పీడీ సత్యనారాయణ, స్పందన అర్జీలు స్వీకరించారు.

## స్పందన సమస్యలు సత్వరం పరిష్కరించాలి- జిల్లా ఎస్పీ కృష్ణారావు

రాయచోటి. నవంబరు 20, ప్రభాతవార్త: అన్నమయ్య జిల్లాలో స్పందన కార్యక్రమం ద్వారా ప్రజలు ఇచ్చే ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని జిల్లా ఎస్పీ కృష్ణారావు పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లాలోని నలుమూలల నుంచి 70 ఫిర్యాదులు వచ్చాయని ఫిర్యాదుదారులను ఎస్పీ స్వయంగా వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను చట్ట పరిధిలో సత్వర న్యాయం అందించాల్సిందిగా తీసుకున్న చర్యలను నివేదికలను ఎప్పటికప్పుడు పోలీసు ప్రధాన కార్యాలయానికి అందజేయాలని జిల్లా ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు.

## నిజం గెలిచింది..రాయచోటిలో టీడీపీ శ్రేణుల సంబరాలు

రాయచోటి. నవంబరు 20, ప్రభాతవార్త: రాష్ట్ర మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడుకు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో సోమవారం బెయిల్ మంజూరు చేస్తూ కోరట్టు ఆదేశాలు ఇవ్వడంతో రాయచోటి నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు తెదేపా కార్యాలయం ఎదుట తెదేపా నాయకులు కార్యకర్తలు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. నిజం గెలిచింది.. అక్రమ కేసులకు న్యాయస్థానంలో న్యాయం గెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంబేపల్లె మండలం మాజీ జడ్పీటీసీ సభ్యుడు నరసారెడ్డి, రాయచోటి పట్టణ అధ్యక్షుడు బోనమల ఖాదర్‌వలీ కొట్టే చలపతి, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు బెయిల్‌పై తెలుగుదేశం నాయకులు సంబరాలు

బద్వేలు, నవంబర్20 ప్రభాతవార్త : స్కిల్ డెవలప్‌మెంటు కేసులో చంద్రబాబుకు కోర్టు పూర్తి ఊరటనిస్తూ బెయిలు మంజూరుచేయడంపై బద్వేలు తెలుగుదేశం నాయకులు సంబరాలు జరుపుకున్నారు. మాజీఎమ్మెల్యే విజయమ్మ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో బాణాసంచా పేల్చి కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోతెలుగుదేశం నాయకులు రంతు గోపాల్, వెంగళరెడ్డి, బిగ్‌బాష, చెన్న క్రిష్ణారెడ్డి, జయరాములు, ఉప్పలపాటి వెంకటసుబ్బయ్య, మస్తాన్‌బాబు, రమణ, ఎస్ ఎం.బాష, గుంతపల్లె నాయుడుతో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన పదో తరగతి విద్యార్థికి ప్రోత్సాహకం



కడప వైద్యవిభాగం, నవంబరు 20, ప్రభాతవార్త: కడప నగరంలోని రాజు హైస్కూలుకు చెందిన నందిమండలం శివ ధరణి పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించినందుకు బీసీ సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు కార్యక్రమంలో బీసీ సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాసా కోదండరామ్, రాజు హైస్కూలు కరస్పాండెంట్ శ్రీమతి పార్వతమ్మలు మెమెంటో, పారితోషికం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజు హైస్కూలు ప్రధానోపాధ్యాయులు నరసింహులు, బొజ్జా ఓబయ్య, బీసీ సంక్షేమ వేదిక నాకులు, చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎ.వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో కార్పొరేట్ సామాజిక బాధ్యతా కార్యక్రమం

కడప వైద్యవిభాగం, నవంబరు 20, ప్రభాతవార్త: కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో 118వ వ్యవస్థాపక దినాన్ని పురస్కరించుకొని కార్పొరేట్ సామాజిక బాధ్యతా కార్యక్రమం మండల పరిషత్ ప్రైమరీ స్కూలు కాగితాలపెంటలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కెనరా బ్యాంకు రీజనల్ మేనేజర్ మురళీమోహన్‌మాట్లాడుతూకార్పొరేట్‌సామాజిక బాధ్యత కింద పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మేనేజర్ రాజశేఖర్, సీనియర్ మేనేజర్ సంపత్‌కుమార్, మేనేజర్ రత్నపాల్, నారాయణ, ఎంఈవో అర్షద్ అహ్మద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడుకు రెగ్యులర్ బెయిల్ రావడం పట్ల సంబరాలు- తెదేపా నాయకులు

కడప వైద్యవిభాగం, నవంబరు 20, ప్రభాతవార్త: తెదేపా జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడకు రెగ్యులర్ బెయిల్ రావడం పట్ల టీడీపీ సీనియర్ నాయకులు ఆలంఖాన్‌పల్లె లక్ష్మీరెడ్డి, కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు, సింగిల్‌విండో మాజీ అధ్యక్షులు మన్‌మోహన్‌రెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, జయరామిరెడ్డి, నాయకులు మామిళ్ల శివ, మేకల వెంకటేష్ యాదవ్, నాసర్ అలలీ, నాగేంద్ర నాయుడు, ఓబుల్‌రెడ్డి, చిప్పగిరి శీను, మీనాక్షి, స్వర్ణలత, ఉమాదేవి, మల్లేశ్వరి, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టిల అభివృద్ధి వైకాపాతోనే సాధ్యం

వేంపల్లె, నవంబర్ 20, ప్రభాతవార్త : ముస్లిం మైనార్టిల అభివృద్ధి కేవలం వైకాపాతోనే సాధ్యమని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. వేంపల్లెలోని గరుగువీధిలో నూతనంగా నిర్మించిన ఆయేషా మసీదును సోమవారం ఆయన ప్రారంభించారు. మైనార్టి సోదరులందరు కలిసి నూతనంగా నిర్మించిన ఆయేషా మసీదును ఎంపీ ప్రారంభించారు.

## అంగన్వాడీ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

పోరుమామిళ్ల , నవంబర్20 ప్రభాతవార్త : అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారి సమస్యలు పరిష్కరించాలనికోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం సీడీపీవోకు సమ్మె నోటీసును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూజిల్లా కమిటి సభ్యులు ఓబుళాపురం విజయమ్మ, పోరుమామిళ్ల ప్రాజెక్టు అధ్యక్షురాలు వినోదా దేవి, టేకూరుపేట సెక్టార్ లీడర్‌దస్తగిరమ్మ, పోరుమామిళ్ల సెక్టార్ లీడర్ రేణుకమ్మ, విజయమ్మ, శ్రీదేవి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎఫ్ఐ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

పోరుమామిళ్ల , నవంబర్20 ప్రభాతవార్త :పట్టణంలో సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సభ్య నమోదు కార్యకమ్రం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆ సంఘం సహాయ కార్యదర్శి వీరపోగు రవి మాట్లాడుతూ రాష్టవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని అనేక దఫాలుగాఆందోళన కార్య క్రమాలు నిర్వహిస్తున్నారాష్ట్ర ప్రబుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నార జగన్‌అధికారంచేపట్టిననాటి నుంచి రోజుకో జీవో తీసుకువస్తూ విద్యారంగాన్ని నాశనం చేస్తున్నారన్నారు.

## సమిష్టికృషితో లక్ష్యాలు సాధించాలి

దువ్వూరు, నవంబరు 20, ప్రభాతవార్త: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పనిచేసే మండల స్థాయి అధికారులు, సిబ్బంది సమిష్టి కృషితో పని చేసి లక్ష్యాలు సాధించాలని మండల ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్ అన్నారు. సోమవారం తహసీల్దారు కార్యాలయంలో వివిధ శాఖలలో జరుగుతున్న

## శివ నామస్మరణతో మార్మ్రగిన మృకుండాశ్రమం

ఒంటిమిట్టనవంబర్20ప్రబాతవార్త: మండలంలోని కొత్తమాదవరం సమీపంలో వున్న మృకుండాశ్రమం శివనామస్మరణతోమార్మోగింది.కార్తీ క మాసం మొదటి సోమవారం కావడంతో భక్తులతోఆలయం నిండిపోయింది. వెకుకజామునుంచే భక్తులు బారులుతీరి స్వామి వారిని దర్శించేకున్నరు.ఆలయఆర్చకులుస్వామివారికిఆభిషేకంచేసిప్రత్యేకపూజలు నిర్వహించారు.మండల ంనుంచేకాకా జిల్లాలోని పలు ప్రాంతాలనుంచి భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నరు.

## గంటానరహరి ఆద్వర్యంలో మహిళలలకు చీరలు పంఫిణీ

ఒంటిమిట్ట నవంబర్20ప్రబాతవార్త:రాజంపేట టిడిపి నాయకులు గంటా నరహరి ఆద్వర్యంలో మండలంలోని పలు గ్రామాలలలో పేద మహిళలలకు చీరలు పంఫిణి చేశారు.గంటా చారిటబుల్ ట్రష్ట తరుపున పేద మహిళలలకు చీరలు పంఫిణి చేసినట్లు మండల తెలుగుదేశం ప్రదాన కార్యదర్శి బొబ్బిలిరాయుడుతెలిపారు.ఆనంతరం భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంనిర్వ హించారు.మండలంలోని గొల్లపల్లి,నరవకాట్‌పల్లి, కొత్తపల్లి, గ్రామాలలో చీరలు పంఫిణి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులునరసింహాలు,యల్లయ్యయాదవ్,ఆయ్యవారయ్య,
రవిశంకర్,గఫూర్, నాగేంద్రా,వెంకటేష్,చిన్నపరెడ్డి, సుబ్బారెడ్డి తదితరులుపాల్గోన్నరు.

## శివ నామస్మరణతో మార్మ్రగిన మృకుండాశ్రమం

ఒంటిమిట్టనవంబర్20ప్రబాతవార్త: మండలంలోని కొత్తమాదవరం సమీపంలో వున్న మృకుండాశ్రమం శివనామస్మరణతోమార్మోగింది.కార్తీ క మాసం మొదటి సోమవారం కావడంతో భక్తులతోఆలయం నిండిపోయింది. వెకుకజామునుంచే భక్తులు బారులుతీరి స్వామి వారిని దర్శించేకున్నరు.ఆలయ ఆర్చకులు స్వామి వారికి ఆభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండలంనుంచేకాకా జిల్లాలోని పలు ప్రాంతాలనుంచి భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నరు.

## గంటానరహరి ఆద్వర్యంలో మహిళలలకు చీరలు పంఫిణీ

ఒంటిమిట్ట నవంబర్20ప్రబాతవార్త:రాజంపేట టిడిపి నాయకులు గంటా నరహరి ఆద్వర్యంలో మండలంలోని పలు గ్రామాలలలో పేద మహిళలలకు చీరలు పంఫిణి చేశారు.గంటా చారిటబుల్ ట్రష్ట తరుపున పేద మహిళలలకు చీరలు పంఫిణి చేసినట్లు మండల తెలుగుదేశం ప్రదాన కార్యదర్శిబొబ్బిలిరాయుడుతెలిపారు.ఆనంతరంభవిష్యత్తుకుగ్యారంటీ కార్యక్రమంనిర్వహించారు. మండలంలోని గొల్లపల్లి,నరవకాట్‌పల్లి, కొత్తపల్లి, గ్రామాలలో చీరలు పంఫిణి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులునరసింహాలు,యల్లయ్య యాదవ్,ఆయ్యవారయ్య, రవిశంకర్,గఫూర్, నాగేంద్రా,వెంకటేష్,చిన్నపరెడ్డి, సుబ్బారెడ్డి తదితరులుపాల్గోన్నరు.

## శివ నామస్మరణతో మార్మ్రగిన మృకుండాశ్రమం

ఒంటిమిట్టనవంబర్20ప్రబాతవార్త: మండలంలోని కొత్తమాదవరం సమీపంలో వున్న మృకుండాశ్రమం శివనామస్మరణతోమార్మోగింది.కార్తీ క మాసం మొదటి సోమవారం కావడంతో భక్తులతోఆలయం నిండిపోయింది. వెకుకజామునుంచే భక్తులు బారులుతీరి స్వామి వారిని దర్శించేకున్నరు.ఆలయఆర్చకులుస్వామివారికిఆభిషేకంచేసిప్రత్యేకపూజలు నిర్వహించారు.మండ లంనుంచేకాకా జిల్లాలోని పలు ప్రాంతాలనుంచి భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నరు.

## గంటానరహరి ఆద్వర్యంలో మహిళలలకు చీరలు పంఫిణీ

ఒంటిమిట్ట నవంబర్20ప్రబాతవార్త:రాజంపేట టిడిపి నాయకులు గంటా నరహరి ఆద్వర్యంలో మండలంలోని పలు గ్రామాలలలో పేద మహిళలలకు చీరలు పంఫిణి చేశారు.
గంటా చారిటబుల్ ట్రష్ట తరుపున పేద మహిళలలకు చీరలు పంఫిణి చేసినట్లు మండల తెలుగుదేశం ప్రదాన కార్యదర్శి బొబ్బిలిరాయుడుతెలిపారు.ఆనంతరం భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.మండలంలోని గొల్లపల్లి,నరవకాట్‌పల్లి, కొత్తపల్లి, గ్రామాలలో చీరలు పంఫిణి చేసినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలోటిడిపినాయకులునరసింహాలు,యల్లయ్య యాదవ్,ఆయ్యవారయ్య, రవిశంకర్,గఫూర్, నాగేంద్రా,వెంకటేష్,చిన్నపరెడ్డి, సుబ్బారెడ్డి తదితరులుపాల్గోన్నరు.

## ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

లక్కిరెడ్డిపల్లె, నవంబరు 20, ప్రభాతవార్త: విద్యార్థులు కష్టపడితేనే ఫలితం ఉంటుందని గ్రంథాలయ అధికారి ఉదయ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం నలందా పాఠశాలలో జాతీయ 56వ గ్రంథాలయ ముగింపు వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తరగతి గదులలో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని బాగా చదువుకోవాలని అలా చేసినప్పుడే విద్యార్థులు పై చదువులకు వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బాలసుబ్రమణ్యం, డైరెక్టర్ రమణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కవుల సమ్మేళనంలో డా.బాబుకు సన్మానం

జమ్మలమడుగు, నవంబరు 20, ప్రభాతవార్త: శ్రీరంగం శ్రీనివాసరావు (శ్రీశ్రీ) కళావేదిక ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన 125వ జాతీయ కవుల సమ్మేళనంలో జమ్మలమడుగు పట్టణానికి చెందిన డా.సత్తెనపల్లి బాబుకు సన్మానం జరిగింది. ఏపీ అధికార బాషా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.విజయబాబు శ్రీశ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షులు డా.కత్తిమండ ప్రతాప్ చేతుల మీదుగా డా.బాబు ఈ అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక రాష్ట్రంలో కూడా పలు అవార్డులను ప్రకటించింది. సోమనాథ సాహిత్య పురస్కారం, తెలంగాణ రత్న అవార్డు, ఉగాది జాతీయ పురస్కాం లాంటి పలు అవార్డులను ఆయన అందుకున్నారు. కాగా జమ్మలమడుగు వాసికి అరుదైన గౌరవం లభించడం పట్ల స్థానికులు, ముఖ్యంగా ఉపాధ్యాయవర్గం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అంగన్‌వాడీలకు రూ.26వేలు జీతం ఇవ్వాలి

### – సీఐటీయూ జిల్లా కార్యదర్శి మనోహర్

జమ్మలమడుగు, నవంబరు 20, ప్రభాతవార్త: అంగన్‌వాడీ వర్కర్లను పర్మినెంట్ చేసి రూ.26వేలు వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బెల్లం మనోహర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి వచ్చే ముందు పాదయాత్రలో అంగన్‌వాడీ వర్కర్లను పర్మినెంట్ చేసి గౌరవ ప్రతమైన వేతనం అది కూడా తెలంగాణ ప్రభుత్వం కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తామని చెప్పి ఇప్పటికీ ఇవ్వకపోవడం దారుణమన్నారు.

## కార్తీక సోమవారం

పుల్లంపేట, నవంబరు 20 ప్రభాతవార్త

పుల్లంపేట మండల కేంద్రంలోని శ్రీ పర్వతవర్ధిని శాంతిలింగేశ్వరస్వామి దేవస్థానంలో కార్తీక మాసం మొదటి సోమవారం మహిళలు పోటెత్తి దీపాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. తెల్లవారుజామున 4 గంటల నుంచే రాత్రి 8 గంటల వరకు కార్తీక దీపాలు వెలిగించే కార్యక్రమం నిర్విరామంగా కొనసాగింది. ఆనాడు ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన సోపానాలు

చిట్వేలి, నవంబరు 20 ప్రభాతవార్త

విజ్ఞానాన్ని పొందడంలో గ్రంథాలయాలు కీలకమని చిట్వేలి తహశిల్దారు శిరీష పేర్కొన్నారు. సోమవారం గ్రంథ పాలకులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా చేపట్టిన 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవ ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తహశిల్దారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కోదండనాయుడు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కామాటం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయురాలు లక్ష్మీదేవిలు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

### విజేతలుగా కర్నూలు, శ్రీకాకుళం

చిట్వేలి, నవంబరు 20 ప్రభాతవార్త

చిట్వేలి మండల పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా ప్రారంభమైన అండర్-14 రాష్ట్రస్థాయి 67వ కబడ్డీ పోటీలు సోమవారంతో ముగిశాయి. పోటాపోటీగా సాగిన ఈ పోటీల్లో బాలుర విభాగంలో మొదటిస్థానం కర్నూలు, రెండో స్థానం, మూడో స్థానం విజయనగరం, నాలుగో స్థానంలో ప్రకాశం జిల్లాలు నిలిచాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎబిన్ ప్రసాద్, తిరుమల విశ్వనాథం, వైసిపి నాయకులు ఎం.కనకరాజా, ముద్దా హరినాథ్‌రెడ్డి, ఎస్‌పిఎస్ డైరెక్టర్ ఎం.నరేష్, సర్పంచ్ గుత్తి నరసింహా, సిహెచ్ఎస్ సభ్యులు గాడి ఇంతియాజ్, శివారెడ్డి, స్థానికేతర వ్యాయామ ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొన్నారు. పోటీల్లో పాల్గొన్న 350 మందికి కార్యక్రమం విధులు నిర్వహించిన ఎన్‌సిసి క్యాడెట్‌లకు సిహెచ్ఎస్ మెమెంటోలు అందించారు. ఆర్థిక దాతలకు, అతిథులకు శ్రీసాయి వికాస్ పాఠశాల యాజమాన్యం శాలువా, మెమెంటోలు సత్కరించా

## బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలి

### – బీసీ చైతన్య సమితి డిమాండ్

సంబేపల్లె, నవంబరు 20, ప్రభాతవార్త: బీసీలు రాజంపేట పార్లమెంటులో 60% ఓట్లు ఉన్న బీసీలకు ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో రాజంపేట పార్లమెంటులో మూడు అసెంబ్లీల స్థానాలలో బీసీలకు అవకాశం ఇవ్వాలని బీజేపీ ఓబీసీ మోర్చా అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు రేపన శివప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రేపన శివప్రసాద్ స్వగృహంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్ కల్పించాలని బీసీ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు బీసీ రమణ, ఏపీ బీసీ ఎస్ఆర్ఐ చైతన్య సమితి అధ్యక్షులు తురక వెంకట సుబ్బయ్య, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు రేపన శివప్రసాద్‌లు పేర్కొన్నారు.

## గ్రంథాలయాలు జ్ఞాన నిలయాలు

బద్వేలు అర్బన్, నవంబర్20 ప్రభాతవార్త :56వ జాతీయ గ్రంథాలయాల వారోత్సవాల ముగింపు సందర్భంగా లైబ్రేరియన్ లక్ష్మిదేవి ఆధ్వర్యంలో ఎన్ జీవో హోం నందు నిర్వహించిన కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పూలే ఆశయ సాధన సమితి ఛైర్మన్ గురుమూర్తి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యోగివేమన విశ్వ విద్యాలయ కౌన్సిల్ మెంబర్ కొండపల్లి చిన్న సుబ్బారావు, ఈ కార్య క్రమంలో షేక్ మాబు సాహెబ్, పి.క్రిష్ణవేణి, కత్తి బ్రహ్మయ్య, కోశాధికారి గంగయ్య, రమణయ్య, నాగార్జున, అన్వర్‌బాష, డీబీఎఫ్ రాష్ట్ర నాయకులు చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు జరిగిన అభివృద్ధే మరో మారు సీఎంగా జగన్

బి.కొత్తకోట, నవంబరు 20, ప్రభాతవార్త: తంబళ్లపల్లె నియోజకవర్గంలో నిరుపేదలకు జరిగిన అభివృద్ధే మరో మారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుంటామని తాకటంవారిపల్లె సచివాలయం-1లో జరిగిన గ్రామ సభలలో ప్రజల గొంతుక మారు మోగింది. సోమవారం బి.కొత్తకోట నగర పంచాయతీ తాకటంవారిపల్లె-1 సచివాలయంలో ప్రభుత్వ నిరుపేదలకు అందించిన అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర సీఎం జగన్ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమమే మళ్లీ ఆయనను సీఎంగా చేస్తుందని, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి చేసిన అభివృద్ధితో తంబళ్లపల్లె నియోజకవర్గం సస్యశ్యామలమైందన్నారు.

## సత్యం గెలిచింది.. కడిగిన ముత్యంలా చంద్రబాబు- పర్వీన్ తాజ్

బి.కొత్తకోట, నవంబరు 20, ప్రభాతవార్త: వైకాపా కుట్ర కుతంత్రాలతో పెట్టిన తప్పుడు కేసులు కోర్టులో నిలబడవని సత్యం గెలిచిందని కడిగిన ముత్యంలా మా నాయకుడు చంద్రబాబుకు బెయిల్ రావడం హర్షనీయమని రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్ఎం పర్వీన్ తాజ్ తెలిపారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ జగన్‌రెడ్డి ప్రభుత్వం 50 రోజులైనా ఒక్క ఆధారం కోర్టు ముందు ఉంచలేకపోయారని కుట్ర కుతంత్రాలతో వేసిన కేసులు నిలబడవన్నారు. చంద్రబాబు నేను తప్పు చేయను, చేయనివ్వను అనే సిద్ధాంతాన్ని పాటించిన మహోన్నత వ్యక్తిని కొనియాడారు. వైకాపా కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని తగిన సమయంలో బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చావిడి కిట్టన్న, దేరంగుల నారాయణ, ప్రభాకర్, రవికుమార్, మస్తాన్‌రెడ్డి, శత్రుఘ్న, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించండి- గుండ్లకుంట శ్రీరాములు



కడప వైద్యవిభాగం, నవంబరు 20, ప్రభాతవార్త: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని గుండ్లకుంట శ్రీరాములు సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులని తెలంగాణను ఎలా అభివృద్ధి చేయాలో కాంగ్రెస్‌కు తెలుసన్నారు. ఇక్కడ ప్రజల ఆకాంక్షలు తెలిసే సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, ఎంఐఎం, బీజేపీ కలిసే పని చేస్తున్నాయని ఎద్దేవా చేశారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీని అఖండ విజయంతో గెలిపించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొట్టిపాటి చంద్రశేఖర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ తదితరులు పాల్గొన్నారు.

## దర్గా స్థలాన్ని కాపాడాలి



కడప వైద్యవిభాగం, నవంబరు 20, ప్రభాతవార్త: నగరంలోని రవీంద్రనగర్‌లో ఉన్న మురాదియా నగర్ దర్గా స్థలాన్ని కబ్జాదారుల నుంచి కాపాడాలని దర్గా పీఠాధిపతి సయ్యద్ మహమ్మద్, తాహిరుల్లా ఖాద్రి కోరారు. సోమవారం ప్రభుత్వ ఖాజా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వారం రోజుల క్రితం దర్గాకు సంబంధించిన స్థలాన్ని ముగ్గురు వ్యక్తులు కబ్జా చేసేందుకు ప్రయత్నంలో భాగంగా గోడ నిర్మించారని పేర్కొన్నారు. ఈ విషయంపై కలెక్టరు, డీఆర్ఓ, కార్పొరేషన్ కమిషనర్, ఆర్డీవో, తహసీల్దారు వక్‌బోర్డు అధికారులకు వినతిపత్రాలు అందజేశామన్నారు. స్వపందించిన డీఆర్వో రెవెన్యూ సిబ్బందిని పంపించి స్థలాన్ని పరిశీలించారని చెప్పారు. పోలీసు వారు వచ్చి గోడ నిర్మాణాన్ని నిలిపివేయించాలని పేర్కొన్నారు. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి సర్వే నంబరు తప్పుగా నమోదు చేసి దర్గా స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. రాజకీయ నాయకులను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా అధికారులు, రాజకీయ నాయకులు స్పందించి దర్గా స్థలాన్ని కాపాడాలని వారు కోరారు.

## అమీన్‌పీర్ దర్గా జిల్లాకే గర్వకారణం

కడప వైద్యవిభాగం, నవంబరు 20, ప్రభాతవార్త: కడప జిల్లాలో అమీన్‌పీర్ దర్గా ఉండడం మన కడప జిల్లాకే గర్వకారణమని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ స్పెషల్ ఆఫీసర్ శివశంకర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన దర్గాను సందర్శించి ప్రార్థనలు చేశారు. మన తెలుగు రాష్ట్రాలలో కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా అమీన్ దర్గా భక్తులు ఉండడం విశేషం. ఇండియన్ రెడ్‌రకాస్ సొసైటీ సీనియర్ సభ్యులు రాయల్ కరీముల్లా మాట్లాడుతూ ఉరుసు ఉత్సవాలలో భాగంగా అమీన్ రక్తదాన కేంద్రం ద్వారా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయాలని వారు కోరారు.

## వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు

బద్వేలు అర్బన్, నవంబర్20 ప్రభాతవార్త : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కుల,మతాలు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ జగన్‌మోహనరెడ్డితోనే సాధ్యమని అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోరామాంజనేయనగర్‌లో మున్సిపాలిటీ అధ్యక్షులు సుందరరామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ యద్దారెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డిఏపీ స్పోర్ట్స్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో గతంలో ఎన్నడూలేనివిధంగా అన్ని రకాల సంక్షేమ పథకాలు అందజేయడం జరిగిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను తూ.చ. తప్పకుండా అనతి కాలంలోనే నెరవేర్చిన ఘనత వైసీపీ పార్టీకే సాధ్యమన్నారు. విద్య, వైద్యం , నాడు-నేడు రైతు భరోసా , గ్రామ సచివాలయాలు , విలేజ్ క్లీనిక్‌లతో పాటు అనేక రకాల సదుపాయాలు కల్పించారన్నారు మున్సిపాలిటీ అభివృద్ధికోసం రూ.130 కోట్లతో అబివద్ధి చేసి పట్టణంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలను ఏర్పాటు చేయడంతో పాటు అనేక రకాల ము న్సిపాలిటీలో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ప్రజల సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కరిముల్లా, ఇన్‌చార్జి అల్లాబకాష్, ఓబుళరెడ్డి, పుత్తా శ్రీరాములు, మౌలాలి, గానుగపెంట రమేష్‌బాబు, నిమ్మకాయల గురివిరెడ్డి, గాజులపల్లె కేశరెడ్డి తో పాటు పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## అమ్మవారి శాలలో శివునికి అభిషేకం

### : ప్రత్యేక అభిషేకంలో పాల్గొన్న 160 ఉభయదాతలు

బద్వేలు అర్బన్, నవంబర్20 ప్రభాతవార్త : కార్తీకమాసం పురస్కరించుకుని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో సోమవారం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవీ. సుబ్బారావు, సె క్రటరీ కొలిశెట్టి నాగరాజతో పాటు పలువురు కమిటి సభ్యుల ఆధ్వర్యంలో వాసవిమాత అమ్మవారికి వివిధ రకాల ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి వెండికలశం చెంబులు సహకరించిన 160 మంది ప్రత్యేక ఉభయదాతల చేతుల మీదుగా వివిధ రకాల ద్రవ్యాలతో వైభవంగా పంచామృత అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అభిషేకంలో పాల్గొన్న పలువురు ఉభయదాతలకు ప్రత్యేక తీర్థ ప్రసాదాలు అందించారు.ఈ కార్యకమ్రంలో ఆర్యవైశ్యవర్తక సంఘం కమిటి సభ్యులు మహిళామండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలకు వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

వేంపల్లె, నవంబర్ 20, ప్రభాతవార్త : విద్యార్థులు గ్రంథాలయాలకు వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఎంఈవో స్టాలిన్‌ఐజాక్ అన్నారు. గ్రంథాలయాల వారోత్సవాల ముగింపు సందర్భంగా సోమవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర భంగా ఎంఈవో మాట్లాడుతూ తాను కూడా గ్రంథాలయాలకు వెళ్లిచదువుకునే వాడినని తెలిపారు. ఆయా పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టిల అభివృద్ధి వైకాపాతోనే సాధ్యం

వేంపల్లె, నవంబర్ 20, ప్రభాతవార్త : ముస్లిం మైనార్టిల అభివృద్ధి కేవలం వైకాపాతోనే సాధ్యమని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. వేంపల్లెలోని గరుగువీధిలో నూతనంగా నిర్మించిన ఆయేషా మసీదును సోమవారం ఆయన ప్రారంభించారు. మైనార్టి సోదరులందరు కలిసి నూతనంగా నిర్మించిన ఆయేషా మసీదును ఎంపీ ప్రారంభించారు. దీంతో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి ముస్లిం మైనార్టి నాయకులు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులందరు ఐకమత్యంగా ఉండాలని కోరారు. ముస్లిం మైనార్టిల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు.

## కాలనీలో మౌళిక వసతులు కల్పించండి బిఎస్‌పి నాయకులు ధర్నా




మదనపల్లె, నవంబర్ 20 ప్రభాతవార్త : పట్టణ శివారు ప్రాంతం ఎగువ కురవంకకు పైనున్న కాలనీకి పేరు పెట్టి మౌళిక వసతులు కల్పించాలని సోమవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయం నందు బహుజన సమాజ్‌పార్టీ నాయకులు కాలనీ వాసులతో కలసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్‌పి రాష్ట్ర నాయకులు బందెల గౌతం మాట్లాడుతూ శివారు ప్రాంతంలో ఉన్న కాలనీ వాసులకు రోడ్లు, కాలువలు, వీధిదీపాలు లాంటి కనీస వసతులు లేకుండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు వెంటనే స్పందించి కాలనీ వాసులకు మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సబ్‌కలెక్టేరేట్ కార్యాలయంలో జరిగిన స్పందనాలో ఏఒకు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజపార్టీ నాయకులతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

## చంద్రబాబు రెగ్యులర్ బెయిల్‌పై టిడిపి సంబరాలు



మదనపల్లె, నవంబర్ 20 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడంపై పట్టణంలో టిడిపి నాయకులు బాణసంచాపేల్చి, స్వీట్లు పంచి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో టౌన్‌బ్యాంకు మాజీ ఛైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్, రాటకొండ మధుబాబు, పూల మురళి, రామక్రిష్ణాచారి, రామచంద్రనాయుడు, నవీన్‌చౌదరి, అరుణ్‌చింటు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత
### బిజెపి రాష్ట్ర కన్వీనర్ మనోహర్‌గౌడ్



మదనపల్లె, నవంబర్ 20 ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణ అందరి భాద్యత అంటూ బిజెపి కిసాన్‌మోర్చా హార్టికల్చర్ రాష్ట్ర కన్వీనర్ కె.మనోహర్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం బిటి కళాశాలలో సిబ్బందితో కలసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చదువుకొన్న కళాశాలకు చేయూతనివ్వాలన్న ఉద్దేశ్యంతో మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. కళాశాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. నాటిన మొక్కలను పరిరక్షించాల్సిన బాధ్యత అందరికి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆనందరెడ్డి, బిజెపినాయకులు బర్నేపల్లె రవికుమార్, బాలసుబ్రమణ్యంయాదవ్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులు కార్యాలయం వద్ద నిరసనలు



మదనపల్లె, నవంబర్ 20 ప్రభాతవార్త : మున్సిపల్ కార్మికులకు పనిముట్లు లేవని విధులు బహిష్కరించి సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసనలు వ్యక్తం చేశారు. రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్, సెక్రటరీ నాగరాజుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటిలో పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు గత ఏడాది కాలంగా పనిముట్లు లేవని ఎన్నోపర్యాయాలు విన్నవించుకొన్నా అదికారులు పట్టించుకోవడం లేదన్నారు. స్పందించకపోవడం వల్లే విదులు బహిష్కరించి నిరసనలు వ్యక్తం చేశామన్నారు. కరోనా సమయంలో పనిచేసిన కార్మికులకు వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏఈ శిరీషకు వినతిపత్రం ఇవ్వగా నెలలో పరిష్కరిస్తామని చెప్పడంతో నిరసనను విరమించి విధుల్లో చేరడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు తిరుమలప్ప, వృద్విరాజ్, మధు, వాసు, భాగ్యమ్మ, వరప్రసాద్, ఇంద్రాణి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మా తాతల ఆస్తి మాకిప్పించండి సార్ స్పందనాలో కలెక్టర్‌కు ఫిర్యాదు

పెద్దమండ్యం, నవంబర్ 20 ప్రభాతవార్త : పెద్దమండ్యం మండలం బండమీదపల్లె పంచాయితీలోని వెలిగళ్ళుజాతీయరహదారిలోని 770,771గల సర్వేనెంబర్‌లో భూమి కలదు. ఈ భూమిలో మాకు భాగం ఉందంటూ ముత్తాతల ఆస్థికోసం మనవళ్ళు సోమవారం జరిగే స్పందనాలో కలెక్టర్ ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలిలావున్నాయి. పెద్దమండ్యం మండలం వెలిగల్లు రోడ్డులో 5.40ఎకరాలు భూమి కలదు. ఇందులో సమానబాగం కోసం స్పందనాలో పేర్కొన్నారు. మండలంలోని బండమీదపల్లెకు చెందిన అబ్దుల్ ఖాదర్, అన్నదమ్ముల సంతానం హసన్‌బాషా, జిలాన్, నూర్‌అహమ్మద్, గుండులు కలిపి గత కొన్ని సంవత్సరాలుగా భూమిని అనుభవిస్తున్నారు. మహబూబ్‌బాషా, తయ్యబ్‌అలీ, జునైద్‌బాషాలు జీవనాధారంకోసం వలస వెళ్లారు. . కుమార్తె వివాహం కోసం డబ్బు అవసరమని ప్రాదేయపడినా కనుకరించకపోవడంతో నాకు సంక్రమించే భాగంనాకు, భూమిలో సమాన బాగం పంచాలని స్పందనాలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇదే కాపీని ఎస్‌పికి పంపినట్లు తెలిపారు. భూమిని సమాన భాగాలుగా పంచి వారినుంచి నాకు, నా కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరడమైందన్నారు.

## బోడివారిపల్లెలో బాబుషూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ

పులివెందుల, నవంబర్ 20, ప్రభాతవార్త ః తొండూరు మండలంలోని బోడివారిపల్లెలో సోమవారం బాబుషూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. తొండూరు మండల టీడీపీ పరిశీలకుడు, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి సోదరుడు మారెడ్డి జయభరత్‌రెడ్డి ఇంటింటికీ వెళ్లి తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేయబోయే పథకాల గురించి వివరించారు. వైకాపా రక్షస పాలన గురించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీటెక్ రవి తనయుడు మారెడ్డి రామ్‌రెడ్డి, తొండూరు టీడీపీ ఇన్‌ఛార్జి శివమోహన్‌రెడ్డి, కంచిరెడ్డి, తొండూరు మండల టీడీపీ నాయకుడు నరాల రవికుమార్‌రెడ్డి, ఎలమకూరు జగన్, బోడివారిపల్లె టీడీపీ నాయకులు కుళాయిరెడ్డి, శంకర్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి ధర్నా

పులివెందుల రూరల్, నవంబర్ 20, ప్రభాతవార్త ః పులివెందుల ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా ఐసీడీఎస్ కార్యాలయం నందు సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం సీఐటీయూ నాయకురాలు సల్మా మాట్లాడుతూ అంగన్వాడీల వేతనాల పెంపు, గ్రాచ్యుటీ, పెన్షన్ అమలు, తదితర సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ డిసెంబరు 8నుండి నిరవధిక సమ్మె నోటీసు ఇస్తున్నట్లు తెలిపరాఉ. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయని తెలిపారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పులివెందుల సీఐటీయూ అంగన్వాడీ ప్రాజెక్టు అధ్యక్షురాలు పద్మావతి, ప్రధాన కార్యదర్శి సలీమా, మండల నాయకురాలు స్వప్న, కళ, మమత, శ్రీలత, జ్యోతి, మధు, పద్మ, లక్ష్మిదేవి, సుజాత, అపర్ణ, వెంగమ్మ, వెంకటలక్ష్మి, బిందు, తదితరులు పాల్గొన్నారు.

## అప్రజాస్వామిక ప్రభుత్వాన్ని గద్దె దించాలి

వేంపల్లె, నవంబర్ 20, ప్రభాతవార్త ః రాష్ట్రాన్ని అడ్డదిడ్డంగా అప్రజాస్వామిక పద్దతిలో పరిపాలన చేస్తున్న జగన్ ప్రభుత్వాన్ని గద్దెదించాల్సిన అవసరం వచ్చిందని టీడీపీ మండల పరిశీలకుడు రఘునాథరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వీరన్నగట్టుపల్లె, ఇడుపులపాయ గ్రామాల్లో బాబుషూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి టీడీపీ ప్రకటించిన మేనిఫెస్టోకు చెందిన కరపత్రాలను ప్రజలకు టీడీపీ, జనసేన నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రఘునాథరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలలో ఆంక్షలు పెట్టి అనేక మంది ప్రజలకు పథకాలు అందకుండా కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.

## కురబలకోటలో బెయిల్‌పై టిడిపి నాయకులు సంబరాలు

కురబలకోట, నవంబర్ 20 ప్రభాతవార్త : టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడుకు రెగ్యులర్ బెయిల్ మంజూరు కావడంతో ఆ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకొన్నారు. సోమవారం స్కిల్ డెవలప్‌మెంటు కేసులో చంద్రబాబుకు హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేస్తూ తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో రాజంపేట బిసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్ ఆధ్వర్యంలో తెదేపా నాయకులు కేకులు పంచి సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా పాలనలో చంద్రబాబుపై కక్షసాధింపు చర్యులు చేపడుతోందన్నారు. చంద్రబాబు త్వరలో ప్రజాక్షేత్రంలోకి రానున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రాబాలక్రిష్ణ, బొగ్గుభాస్కర్, పూసా మోహన్‌రెడ్డి, అయూబ్, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే జగనన్న ద్యేయం : ఎమ్మెల్యే







వీరబల్లి, నవంబర్20, ప్రభాత వార్త: ప్రజా సంక్షేమమే జగనన్న ద్యేయమని రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున రెడ్డి అన్నారు. వైనీడ్స్ జగన్ అనే కార్యక్రమమంలో బాగంగా మండలంలో మొదటగా పెద్దివీడు గ్రామ పంచాయితీలో గ్రామ సచివాలయం దగ్గర ఆ గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్న పాల వెల్లువ మహిళా డైరీ సహకా సంఘంను ఎమ్మెల్యే ప్రారంభించి పార్టీ జండాను ఆవిష్కరించారు. అనంతరం వీరబల్లి గ్రామ పంచాయితీలోని నూతనంగా నిర్మించబడిన రైతు బరోసా కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం పుత్తావాండ్లపల్లె వైసిపి సీనియర్ నాయకుడు సిరిగిరి కుళాయిరెడ్డి తనయుడు సిరిగిరి శ్రీనివాసులు రెడ్డి మండల కేంద్రంలో రెండు లక్షల 50వేలు రూపాయలు ఖర్చు చేసి సిసి కెమరాలను అమర్చడం జరిగింది. అదేవిధంగా సానేపాయ గ్రామ సర్పంచ్ నేతి ఆంజనేయులు ఏర్పాటు చేసిన కార్యక్రమమంలో ఆయన పాల్గొన్నారు. అక్కడ జగనన్న పరిపాలన విధానాన్ని గూర్చి వివరవించారు. ఈ కార్యక్రమంమలో మండల ఎంపీపీ గాలివీటి.వెంకట రాజేంద్రనాథ రెడ్డి, జెడ్పీటీసీ శివరాం గౌడ్, సొసైటీ అధ్యక్షులు కల్లూరి.రామ్మోహన్ రెడ్డి, అమర్నాద్ రెడ్డి, ఎంపీడీఓ మల్లీశ్వరి, తాహశీల్దార్ మహేశ్వర్ రెడ్డి, పశు వైద్యశాల డిడి మాలకొండయ్య, రూరల్ సిఐ తులసీరాం, మండల వైసిపి నాయకులు గాలివీటి. వీరనాగిరెడ్డి, వంగిమళ్ల జయారెడ్డి, విఆర్ విద్యాసంస్థల అధినేత వి.ఆర్ రెడ్డి, అన్నమయ్యజిల్లాబిసినాయకుడు మోడెం. నాగభూషణం, సచివాలయ జేఏసి కన్వీనర్ నరేష్, సచివాలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది, వైసిపి కార్యకర్తలు, ప్రజలు, పాల్గొన్నారు.

## రెగ్యులర్ బెయిల్‌పై టిడిపి నాయకులు సంబరాలు



ములకలచెరువు, నవంబర్ 20 ప్రభాతవార్త : టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు నిజమైన నాయకుడని మండల తెదేపా కన్వీనర్ పాలగిరి సిద్ద అన్నారు. సోమవారం స్కిల్ డెవలప్‌మెంటు కేసులో చంద్రబాబుకు హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేస్తూ తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో మండల కన్వీనర్ సిద్ద ఆధ్వర్యంలో తెదేపా నాయకులు కేకులు పంచి సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా పాలనలో చంద్రబాబుపై కక్షసాధింపు చర్యులు చేపడుతోందన్నారు. ప్రజా ఆదరణ కలిగిన నేత చంద్రబాబు అన్నారు. చంద్రబాబు త్వరలో ప్రజాక్షేత్రంలోకి రానున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కెవి.రమణ, కేశువులు, వెంకటస్వామి, బషీర్, గాండ్ల రెడ్డప్ప, రామాంజులు రమణ, బుర్ర రమణ, జహీర్, గౌతం పాల్గొన్నారు.

## అంగళ్ళులో అత్యాధునిక డెంటిల్ క్లినిక్ ప్రారంభం




కురబలకోట, నవంబర్ 20 ప్రభాతవార్త : అంగళ్ళులో అత్యాధునిక డెంటిల్ క్లినిక్‌ను జిల్లా వైఎస్ఆర్ సిపి డాక్టర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అనీల్‌కుమార్‌రెడ్డి, జడ్పిటిసి బైసానిజ్యోతి, సర్పంచ్ పోరెడ్డి విశ్వనాథ్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా దంతవైద్యనిపుణులు ప్రవీన్ మాట్లాడుతూ అన్ని వయస్సుల వారికి శరీరంకు తగ్గట్టుగా దంతాలు ఆరోగ్యవంతంగా ఉండాలన్నారు. మనం ప్రతిరోజూ భుజించే ఆహారం త్వరగా జీర్ణం కావాలంటే దంతాల ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. వీటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో అంగళ్ళులో మొట్టమొదటిసారిగా అధునాత డెంటల్‌క్లినిక్‌ను ప్రారంభించడం శుభపరిణామమని మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఇక్కడ సామాన్య ప్రజల కోసం మెరుగైన సేవలు అందించేందుకు ప్రారంభించామని వైద్యాధికారులు ప్రవీణ్ తెలిపారు. క్లినిక్‌తో పాటు శిబిరాలు కూడా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుక్కా సుజాత, రామచంద్ర, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పఠనాశక్తిని పెంచుకోవాలి



కురబలకోట, నవంబర్ 20 ప్రభాతవార్త : విద్యార్థులు పుస్తకపఠనా శక్తిని పెంపొందించుకోవాలని ఎంపిపి దస్తగిరిసాబ్ అన్నారు. సోమ వారం గ్రంధాలయాల వారోత్స వాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహు మతులు, ప్రశంసాపత్రాలను స్థానిక గ్రంధాలయాల్లో పంపిణీ చేశారు. జడ్పిటిసి బైసాని జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు గ్రంధాలయాలకు విచ్చేసి పత్రికలుచదవడం అలవర్చుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రంధాలయ అధికారి చంద్రశేఖర్, ఎంపిడిఓ దిలీప్‌కుమార్, మండల ప్రత్యేక ఆహ్వానితులు,బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, హెచ్‌ఎం నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## మ్యాంగో డిబి టెక్నాలజీపై ఆసక్తి పెంచాలి




కురబలకోట, నవంబర్ 20 ప్రభాతవార్త : విద్యార్థులు నూతన టెక్నాలజీలపై పట్టు సాధించాలని రీసోర్స్‌పర్సన్ బి.ప్రభు అన్నారు. సోమవారం మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో డేటాసైన్స్ విభాగంలో నోఎల్‌క్యూ మ్యాంగోడీ, స్కెలాబుల్ ఈకామర్స్ సెల్యూషన్స్‌పై హ్యాండ్స్‌ఆన్ వర్క్‌షాపును నిర్వహించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాఎస్, క్యూఎల్ అనేది డేటా బేస్ మేనేజ్‌మెంటు సిస్టం యొక్క అడ్వాన్స్ టెక్నాలజీ అని నిర్మాణత్మక సెమీస్ట్రెచ్చర్ డేటా ప్రతిపాదనతో డేటాను నిల్వ చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. పరిశ్రమల్లో పెద్ద కంపెనీల్లో డేటాను స్టోరేజ్ చేయడానికి ఇందులో ఉంటాయన్నారు. వీటిపై విద్యార్థులు పట్టు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ విభాగాదిపతి డాక్టర్ కుసుమ, డాక్టర్ లోకేశ్వరన్, నందిని, క్రిష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్శిటి స్థాయి క్రీడల్లో జ్ఞానాంబిక విద్యార్థుల ప్రతిభ

మదనపల్లెక్రైం, నవంబర్ 20 ప్రభాతవార్త : పట్టణానికి చెందిన జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు యూనివర్శిటి స్థాయి కరాటే, జూడో, బాక్సింగ్, థైక్వాండో పోటీలలోపాల్గొని 6బంగారు. 5వెండి పథకాలు సాధించినట్లు కరస్పాండెట్ ఆర్.గురుప్రసాద్ తెలిపారు. బాక్సింగ్‌లో ఎస్.మహమ్మద్‌యాసిన్ బంగారు పథకాన్ని సాధించారు. బాబాపకృద్దిన్ తైక్వాండోలో రెండు బంగారు పథకాలు, జగదీష్ థైక్వాండోలో 54కిలోల విభాగంనలో బంగారు పథకాన్ని సాధించాడు. కరాటేలో చాణుక్య బంగారు పథకాన్ని సాధించారు. ఫరూక్ థైక్వాండాలో వెండిపథకం, నిచల్ జూడో 66కిలోల విభాగంలో వెండిపథకాన్ని, అబ్దుల్ వదుద్ 80కిలోల థైక్వాండోలో వెండిపథకం సాధించారు. వీరిని కరస్పాండెంట్ ఆర్.గురుప్రసాద్, ప్రిన్సిపాల్ ఎస్.రమాదేవి, అధ్యాపకులు అభినందించారు.

## న్యూమోనియా నివారణ చర్యలపై అవగాహన

పీలేరు, నవంబరు 20 ప్రభాతవార్తః పట్టణంలోని గోపాల్ స్ట్రీట్‌లో న్యూమోనియా- నివారణ చర్యలపై సోమవారం డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ ఆద్వర్యంలో పిల్లల తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యం ప్రశాంతంగా ఊపిరి తీసుకోవాలంటే న్యూమోనియాలక్షణాలు తక్షణం తీసుకోవాల్సిన నివారణ చర్యలపైప్రతి తల్లికి అవగాహన కల్పించారు.

## కోర్టులో పూర్తిస్థాయి బెయిల్

చిట్వేలి, నవంబరు 20 ప్రభాతవార్త తెలుగుదేశంపార్టీ జాతీయ నాయకులు నారా చంద్రబాబునాయుడుకు స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో సోమవారం కోర్టులో పూర్తిస్థాయి బెయిల్ రావడంతో చిట్వేలి మండలంలో మాజీ టిడిపి మండల పార్టీ ప్రెసిడెంట్ లారీ సుబ్బరాయుడు, కాకర్ల నాగార్జున ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలు, ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి భారీగా బాణాసంచ కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలు రామాంజనేయులు, మన్నూరు సత్యనారాయణ, సి.కందులవారిపల్లె సర్పంచ్ యామల శ్రీదేవి, ఉపసర్పంచ్ బాలు రెడ్డయ్య, పాటూరి నరసింహులు, ఏదోటి శివశంకర్, మాచిన రవీంద్ర, దేరంగుల సాయి, కస్తూరి చంద్రయ్య, ఒరుసు గుండాలయ్య, పెరుగు వెంకటసుబ్బయ్య, కాకర్ల వెంకటేశ్వర్‌రావు, జనసేన మాదాసు శివ, పెద్దఎత్తున మహిళలు,

## కార్తికమాసం సోమవారం చల్లని కబురు అందించిన హైకోర్టు



నిమ్మనపల్లె, నవంబర్ 20 ప్రభాతవార్త: రాష్ట్ర టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబుకు కార్తీకమాసం సోమవారం సందర్భంగా రాష్ట్ర హైకోర్టు చల్లని కబురు అందించిందని టిడిపి నాయకులు సోమవారం మండల కేంద్రమైన నిమ్మనపల్లెలో సంబరాలుజరిపారు. రాబోయే రోజుల్లో టిడిపి నాయకులు చంద్రబాబుకు అన్ని శుభాలే జరుగుతాయని వీరు అన్నారు. ఈ సందర్భంగా రెగ్యులర్ బెయిల్ రావడంతో జెండాను ఆవిష్కరించి నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపిలు రెడ్డప్పరెడ్డి, పారిజాత మల్లికార్జున, రమణ, చంద్రా, శంకరా, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు వాహనదారులకు కౌన్సిలింగ్

నిమ్మనపల్లె, నవంబర్ 20 ప్రభాతవార్త: మండలంలో నడిపే ప్రైవేటు వాహనదారులకు సోమవారం ఎస్ఐ రామక్రిష్ణ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమాదాలు జరగకుండా వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు అందజేశారు.

## పేకాటరాయుళ్ళు అరెస్టు

నిమ్మనపల్లె, నవంబర్ 20 ప్రభాతవార్త: మండలంలోని సైదాపేటలో పేకాట ఆడుతున్న ఐదుమందిని సోమవారం అదుపులోకి తీసుకొన్నట్లు ఎస్ఐ రామక్రిష్ణ తెలిపారు. వీరినుంచి రూ.2490లను స్వాధీనం చేసుకొన్నామన్నారు.

## లయన్స్‌క్లబ్ వారిచే ఉచిత కంటి వైద్యశిబిరం



రామసముద్రం, నవంబర్ 20 ప్రభాతవార్త : మండలంలోని చెంబకూరులో లయన్స్‌క్లబ్ వారిచే ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించడం జరిగింది. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లె భాస్కరాచారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటిలో శుక్లం కలిగి ఉన్న 38మందికి ఆపరేషన్ల చేయించడానికి మదనపల్లె లయన్స్‌కంటి ఆసుపత్రికి తరలించినట్లు డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్నది చేతల పాలన : ఎమ్మెల్యే




రామసముద్రం, నవంబర్ 20 ప్రభాతవార్త : జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతోందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. మండలంలోని అరికెల పంచాయితీ కేంద్రంలో ఎంపిపి కుసుమకుమారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్నే రాష్ట్రానికి సిఎం ఎందుకు కావాలనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారంచేసిన రెండేళ్ళల్లో 90శాతం పథకాలు అమలుచేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నారాయణస్వామి, డిటి శ్రీనివాసరావు, కార్యదర్శులు రామక్రిష్ణ, చంద్రశేఖర్, తట్టిశ్రీనివాసులు, కుసుమకుమారి, రామచంద్రారెడ్డి, రమణారెడ్డి, గంగాధర్‌నాయుడు, కేశవరెడ్డి, నందకిషోర్‌రెడ్డి, కొండూరు క్రిష్ణారెడ్డి, తిమ్మయ్య, చంద్ర, క్రిష్ణప్ప, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సంక్షేమ పథకాలబోర్డు ఏర్పాటు మున్సిపల్ కమీషనర్



బి.కొత్తకోట, నవంబర్ 20 ప్రభాతవార్త : బి.కొత్తకోట నగర పంచాయితీలోని ఒకటవ సచివాయంలో సోమవారం మున్సిపల్ కమీషనర్ మనోహర్ వైఎస్ఆర్ సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ బోర్డులో ప్రజలకు ప్రభుత్వం అందించిన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు జేసిఎస్ కన్వీనర్ మోహన్, పట్టణ అధ్యక్షులు చిన్నిక్రిష్ణ, సచివాలయ కన్వీనర్ చాంద్‌బాషా, ప్రచారకార్యదర్శి అయూబ్‌బాష, అంజమ్మ, గృహసారథులు, వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్త బోట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి
### జనసేన నియోజకవర్గ సమన్వయ ఛైర్మెన్ సాయినాథ్



ములకలచెరువు, నవంబర్ 20 ప్రభాతవార్త : విశాఖపట్టణం షిపింగ్ హార్బర్లో జరిగిన అగ్నిప్రమాదంలో బోట్లు కాలిపోయిన బోట్లు యజమానులకు ప్రభుత్వం వెంటనే కొత్తబోట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకమటీ ఛైర్మెన్ సాయినాథ్ అన్నారు. సోమవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అగ్నిప్రమాదంలో సుమారు 40బోట్లు దగ్దం కావడం దురదృష్టకరమన్నారు. కాలిపోయిన బోట్లు వారికి తక్షణమే బోట్లు మరమ్మత్తులకు పూర్తి బాధ్యత చేపట్టాలన్నారు. ప్రభుత్వ భద్రత విషయంలో వైఫల్యం చెందిందని అన్నారు. జనసేన ఈ ప్రమాదాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా భద్రత వ్యవస్థను మెరుగుపరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# భగత్‌సింగ్ విగ్రహం ఏర్పాటు చేయాలి

## - ఆర్ఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్

కడప ఎడ్యుకేషన్, నవంబరు 20, ప్రభాతవార్త:
స్వాతంత్ర్య ఉద్యమంలో భారతదేశం కోసం ప్రాణాలర్పించిన సర్దార్ భగత్ సింగ్ విగ్రహం కడప నగరంలో ఏర్పాటు చేయాలని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆర్ఎస్‌యూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ కడప నగరంలో భగత్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేయాలని స్వాతంత్ర్య ఉద్యమాల్లో భారతదేశం కోసం చిన్ననంలోనే దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ అని కావునా కడప నగరంలో ఆయన విగ్రహం ఏర్పాటు చేసి ప్రజలు, యువత, మరియు విద్యార్థులు ఉద్యమకారులు ఎంతో సంతోషిస్తారని ఆయన అన్నారు. భగత్‌సింగ్ జయంతికి మరియు వర్ధంతికి దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్‌సింగ్‌ను ప్రజలందరూ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి దేశభక్తి చాటే విధంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవరెడ్డి, ఆర్ఎస్‌యూ నగర అధ్యక్షుడు హరి, నాయకులు ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షల ఫీజుల పేరుతో అక్రమాలు

కడప ఎడ్యుకేషన్, నవంబరు 20, ప్రభాతవార్త: కడప, అనంతపురం, కర్నూలు, చిత్తూరు జిల్లాలో పదో తరగతి పరీక్ష ఫీజుల పేరుతో అక్రమాలకు పాల్పడి దోపిడీకి గురి చేస్తున్న కార్పొరేట్, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లో విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ వెంకట కృష్ణారెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లా, అనంతపురం, కర్నూలు, చితూనతరు జిల్లాల్లో ఉన్న కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని తక్షణమే ఆ పాఠశాలలో విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ కడప, అనంతపురం, చిత్తూరు, కర్నూలుజిల్లా నాయకులు స్వరూప్ తేజ, శ్రీనాథ్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కిశోర్‌కుమార్‌రెడ్డికి గ్రామాల్లో ప్రజలు బ్రహ్మరథం



కలికిరి, నవంబరు 20, ప్రభాతవార్త: కలికిరి పంచాయతీలో పర్యటిస్తున్న పీలేరు నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డికి గ్రామాల్లో ప్రజలు, మహిళలు అడుగడుగునా ఘనస్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పడుతున్నారు. సోమవారం కలికిరి పంచాయతీలోని అస్విరెడ్డిగారిపల్లి, అంకెంవారిపల్లి చెరువుముందరపల్లె, మాదిగపల్లె గ్రామాల్లో కిశోర్‌కుమార్‌రెడ్డి పర్యటించారు. చెరువుముందరపల్లెలో తెదేపా జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు నల్లారి లక్ష్మీకర్‌రెడ్డి, నల్లారి చంద్రకుమార్‌రెడ్డి, కలికిరి మేజర్ పంచాయతీ సర్పంచ్ ఆర్.ప్రతాప్‌కుమార్‌రెడ్డి, కలికిరి మండలం టీడీపీ అధ్యక్షుడు నిజాముద్దీన్, టీడీపీ నాయకుడు కె.సహదేవరెడ్డి, కాప్త్ర రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు పులి సత్యనారాయణరెడ్డి, టీడీపీ బూతు కన్వీనర్లు మునాఫ్, అక్బర్, వెంకట నారాయణరెడ్డి, రాజంపేట పార్లమెంటు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కలికిరి సీహెచ్‌సీ వైద్యంపై హర్షం



కలికిరి, నవంబరు 20, ప్రభాతవార్త:
కలికిరి మండలం కేంద్రంలోని సీహెచ్‌సీలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రతినిత్యం వైద్యాధికారులు, వైద్యసిబ్బంది సమయపాలన పాటిస్తూ చికిత్సల నిమిత్తం వైద్యసేవల కోసం వస్తున్న రోగులకు సకాలంలో స్పందిస్తూ వైద్య సేవలు అందిస్తున్నారు. గతంలో కంటే ప్రస్తుతం సీహెచ్‌సీకి వచ్చే రోగుల సంఖ్య పెరుగుతోంది. సీహెచ్‌సీలో చిన్నపిల్లల శస్త్రచికిత్సలు మరియు స్త్రీలకు స్పెషాలిటీ వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. ఈ సేవలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇప్పటికే ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## రాష్ట్రషం బాగుండాలంటే మరోసారి జగనన్నను సీఎం చేద్దాం

### - మార్కెట్ కమిటీ ఛైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి

రామాపురం, నవంబరు 20, ప్రభాతవార్త: రాష్ట్రం బాగుండాలంటే మరోసారి జగనన్నను సీఎం చేద్దామని లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ ఛైర్మన్ కె.విశ్వనాథరెడ్డి అన్నారు. మండలంలోని సరస్వతిపల్లె పంచాయతీలోని గ్రామ సచివాలయం వద్ద సోమవారం జరిగిన ఏపీకి సీఎం జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి ఉషారాణి, మాజీ ఎంపీపీ మండల వైసీపీ కన్వీనర్ జనార్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ మాసనరెడ్డి, జడ్పీటీసీ మాసన వెంకటరమణ, మండల ఉపాధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి, సర్పంచ్ మునీర్‌బాషా, వైసీపీ రాష్ట్ర యువజన విభాగ జనరల్ సెక్రటరీ మారం వెంకటసుబ్బారెడ్డి, హౌసింగ్ ఏఈ ప్రసాద్, పీఆర్ఏఈ చంద్రబాబురెడ్డి, ఉపసర్పంచ్ చంద్ర, సర్పంచ్ వెంకటరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు ఆదినారాయణరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



తంబళ్లపల్లె, నవంబరు 20, ప్రభాతవార్త:
తంబళ్లపల్లెలో శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ నైనారు మధుబాల ఆదేశాల మేరకు ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జరిగిన గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ తదితర పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు ఎంఈవో-2 నాగ సుబ్బరాయుడు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి జిలానీబాషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల ఆర్థిక స్థితిగుతలపై జాతీయ స్థాయి సర్వే



పెండ్లిమర్రి, నవంబరు 20, ప్రభాతవార్త: దేశంలో ప్రజల ఆర్థిక స్థితిగతులపై జాతీయ స్థాయిలో సర్వే ఎనిర్వహిస్తున్నట్లు కడప ప్రాంతీయ కార్యాలయం సీనియర్ స్టాటిస్టికల్ ఆఫీసర్ కౌశిక్ మిత్ర అన్నారు. ఇందులో భాగంగా పెండ్లిమర్రి మండలంలోని వెల్లటూరు పంచాయతీలో కేంద్ర ప్రభుత్వ సంస్థ జాతీయ గణాంకాల సంస్థ ఆధ్వర్యంలో సర్వే చేపట్టారు. గృహ వినియోగ ఖర్చులు విద్య, వైద్య, ఆర్థిక రంగాలపై సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ వి.మల్లికార్జున, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

# భక్తజనంతో పొలతల కిటకిట..

పెండ్లిమర్రి, నవంబరు 20, ప్రభాతవార్త: మండలంలోని గంగనపల్లె పంచాయతీలో వెలసిన మల్లేశ్వర స్వామి ఆలయంలో కార్తీక సోమవారం సందర్భంగా భక్తజనంతో కిటకిటలాడింది. స్వామి వారిని, మల్లేశ్వర స్వామి, అక్కదేవతలు, బండెన్నను కాశినాయనను, పుట్ట ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకొని పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ అంబటి నాగమల్లారెడ్డి, ఈవో శ్రీనివాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## తంబళ్లపల్లె మండలాభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం

### - ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి

తంబళ్లపల్లె, నవంబరు 20, ప్రభాతవార్త: తంబళ్లపల్లె మండల అభివృద్ధికి ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి సహకారంతో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమిష్టి కృషితో మండలాన్ని అభివృద్ధి వైపు నడుపుదామని ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి కోరారు.

# రాయలసీమ మొత్తం కరువు ప్రాంతంగా ప్రకటించాలి

## - రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి



గాలివీడు, నవంబర్ 20(ప్రభాతవార్త):
రాయలసీమ ప్రాంతం మొత్తం కరువు ప్రాంతంగా ప్రకటించాలని, రాయలసీమలో రైతులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో కరువు పర్యటనను గాలివీడు మండలంఒలని వెలిగల్లు ప్రాజెక్టు వద్ద నుండి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో నేటి వరకు అధికార పార్టీ ప్రారంభోత్సవాలతో ఆర్భాటాలు చేస్తున్నారు తప్ప రాయలసీమ ప్రాంత అభివృద్ధి వలసలు, రైతుల ఆత్మహత్యల గురించి మాట్లాడిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై ఒక్క సమీక్ష కూడా చేయలేదన్నారు. అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి రెండేళ్లు అయినా డీపీఆర్ తయారు చేయకుండానే ఆర్భాటంగా రూ.660 కోట్లతో టెండర్లు పిలిచారన్నారు. సీఎం సొంత జిల్లాలోనే అభివృద్ధి చేస్తారని ఎంతో కలలుగన్నామని నేటి వరకు ఒక ప్రాజెక్టు కూడా రాయలసీమలో ఏర్పాటు చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తే 1.25 లక్షల మందికి ఉపాధి వస్తుందని గొప్పలు చెప్పిన సీఎం జగన్ నేటి వరకు మూడు సార్లు శంకుస్థాపనలు చేశారు తప్ప స్టీల ప్లాంట్ పనులు ప్రారంభించలేదన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు లింగమూర్తి, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బాషా, సత్యసాయి జిల్లా కార్యదర్శి నాగన్న, రాయలసీమ మహిళా సంఘం రాష్ట్రం నాయకులు తస్లీమ్, లక్ష్మీదేవి, సత్యసాయి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గంగులమ్మ, సుగుణమ్మ, రాయలసీమ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అరుణ్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్వోల సంఘం అధ్యక్షుడిగా పూజారి వెంకటరమణ

తంబళ్లపల్లె, నవంబరు 20, ప్రభాతవార్త: తంబళ్లపల్లె మండల వీఆర్వోల సంఘం అధ్యక్షుడిగా పూజిరి వెంకటరమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం వీఆర్వోల సమావేశంలో మండలంలోని వీఆర్వోలు తమ సంఘం అధ్యక్షుడిగా పూజారి వెంకటరమణను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రైతులు, కక్షిదారుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తహసీల్దారు శ్రీనివాసులు ప్రత్యేకంగా ఆయనను అభినందించారు. మండలంలోని వీఆర్వోలు మాధవరెడ్డి, రమణ, భరత్, శ్రీనివాసులు, కార్యాలయ సిబ్బంది నూతన అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపారు.

# స్పందనలో ఇచ్చిన ఫిర్యాదులకు స్పందించని అధికారులు



కడప కార్పొరేషన్, నవంబరు 20, ప్రభాతవార్త:
స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టరుకు వినతిపత్రాలు ఇచ్చామని వాటిపై కింది స్థాయి అధికారులు ఏమాత్రం స్పందించడం లేదని ఏపీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎ.బాల ఓబయ్య ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కిరణ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బి.విజయ, మైదుకూరు నియోజకవర్గ కన్వీనర్ రవి, జిల్లా ప్రచార కార్యదర్శి సుధాకర్, మైదుకూరు మండల మహిళా మండలి అధ్యక్షురాలు సంతోషమ్మలు పాల్గొన్నారు.

# బాబుకుబెయిల సంబరాల్లోటిడిపిశ్రేణులు

పెద్దమండ్యం నవంబర్ 20 ప్రభాతవార్త
ఎపిస్కిల్‌డెవలప్‌మెంట్ కేసులోమాజిముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకుహైకోర్టు రెగ్యులర్‌బెయిల్ మంజూరుచేయడంతో సోమవారం మండలటిడిపిమాజిఅధ్యక్ష్యుడు సిద్ధవరంప్రసాద్ టిడిపికార్యకర్తల ౹బాణాసంచాపేల్చిసంబరాలుజరుపుకున్నారు.అక్రమంగా అరెస్టుచేసి 52రోజులుజైల్లోపెట్టిన నిజంఎప్పటికైనాగెలుస్తుందని ఆత్మవిశ్వాపంతోఉన్న మానాయకుడుకు చివరికినిజమే గెలిచిందని కొనియాడారు.అక్రమఅరెస్టులు,కేసులు ఎప్పటికీ నిలబడవని ప్రజలకు బాబుపైనమ్మకం విశ్వాసంఉన్నాయన్నారు.జగన్‌కుట్రలును ప్రజలుగమనిస్తున్నారన్నారు.రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభంజనం సృష్టిస్తుందని అన్నారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# న్యాయం ఎప్పటికి గెలుస్తుంది....

**అన్యాయం ఎప్పటికి నిలవదు....**
**చంద్రబాబునాయుడు గారి వెంట ఎప్పుడు ప్రజా దీవెనలు ఉన్నాయి...**
**గాజుల ఖాదర్‌బాసా, తెదేపా రాష్ట్ర కార్యదర్శి**



రాయచోటి, నవంబరు 20 ప్రభాతవార్తః నారా చంద్రబాబునాయుడు గారు రాష్ట్ర ప్రజల దీవెనలు ఆయన వెంట ఉన్నాయని గాజుల ఖాదర్‌బాషా పేర్కొన్నారు. సోమవారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి అజెండా తెదేపా నాయకులపై కేసులు పెట్టడం, అభివద్ది మాత్రం ఆయన అజెండాలోనే లేదు రాష్ట్ర ప్రజల సొమ్మును దోచుకుని కోట్లాదిరూపాయలు తాడేపల్లె నివాసంలోఖజా నా నింపుకుంటున్నారని తీవ్రంగా దుయ్యబట్టారు. యువగళం పాదయాత్ర మా ప్రియతమ నాయకులు నారాలోకేష్‌బాబు ప్రారంభించబోతున్నారని వైసీపీ నాయకులు సొల్లు కబుర్లు మానుకోవాలన్నారు. ప్రజాతీర్పులో వారికి తప్పకుండా గుణపాఠం ఈకార్యక్రమంలో రాజంపేట తెలుగుయువత కార్యదర్శి మైనుద్దీన్ పాల్గొన్నారు.

## కార్తీకమాసంలో అయ్యప్పలకు నిత్యాన్నదానం



గాలివీడు, నవంబర్ 20(ప్రభాతవార్త):
కార్తీకమాసంలో అయ్యప్పస్వామి మాలధారులకు నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సేవాభావం సంస్థ అధ్యక్షులు ఆర్యశంకర్ పేర్కొన్నారు. సోమవారం గురుస్వాములతో కలిసి మధ్యాహ్నం భిక్ష ఏర్పాటు చేశారు. సోమవారం గురుస్వాములతో కలిసి మధ్యాహ్నం భిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలివీడు పెద్దచెరువు కట్టపై ఉన్న శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రతి రోజు విధిగా మధ్యాహ్నం భిక్ష అయ్యప్పస్వామి మాలదారులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం కార్తీక మాసం పూర్తయ్యే వరకు కొనసాగించనున్నట్లు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంలో దాతలు ఎవరైనా భాగస్వాములు కావాలనుకుంటే అవకాశం కల్పిస్తామన్నారు.

## తాగునీటి ఎద్దడిపై ప్రత్యేక దృష్టి సారించాలి- కలెక్టర్, ఎమ్మెల్యే

రాయచోటి. నవంబరు 20, ప్రభాతవార్త: వర్షాభావ పరిస్థితుల్లో నియోజకవర్గంలోని గ్రామాల్లో నెలకొంటున్న తాగునీటి ఎద్దడిపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిలు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్‌లో మినీ వీడియోకాన్ఫరెన్స్ హాలులో రాయచోటి నియోజకవర్గంలో జరుగుతున్న గడప గడపకు మన ప్రభుత్వం, జల్ జీవన్ మిషన్ కింద చేపట్టిన పనుల పరిస్థితిపై పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ విభాగాలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆయా శాఖల ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టర్ మరియు ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ ప్రసన్నకుమార్, పీఆర్‌ఎస్‌ఈ ఎం దయాకర్, పీఆర్ డీఈ వెంకటరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌డీఈలు శ్రీనివాసులురెడ్డి, ఆయా శాఖల మండల ఇంజినీరింగ్ అధికారులు, స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాల కిశోర్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు

## రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్

పీలేరు, నవంబరు 20 ప్రభాతవార్తః అబద్ధాలతో ప్రజల చెవుల్లో పూలు పెట్టడానికి ప్రయత్నిస్తున్న తెదేపా ఇన్‌ఛార్జి కిశోర్‌కుమార్‌రెడ్డికి రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాసిరకం మద్యం, పీలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ, ఆసుపత్రుల అభివద్ది విషయమై తెదేపా ఇన్‌ఛార్జి కిశోర్‌కుమార్‌రెడ్డి చేసిన విమర్శలను తీవ్రంగా ఖండించారు. ఈకార్యక్రమంలో వైసీపీఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రవికుమార్, మాజీ సర్పంచి చంద్రశేఖర్,వైసీపీనాయకులుఆనంద్, రమేష్, శ్యామ్‌లు పాల్గొన్నారు.

## 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం

పీలేరు, నవంబరు 20 ప్రభాతవార్తః గ్రంథాలయాల వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక గ్రంథాలయ కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈఓ లోకేశ్వరరెడ్డి మాట్లాడుతూ చిరిగిన చొక్కా అయినా వేసుకో కానీ ఓ మంచి పుస్తకం కొనుగోలు చేసి ఆపుస్తకం మీ జీవితాన్ని మారుస్తుందని తెలిపారు. నవంబరు 14వ తేదీ నుంచి జరిగిన 56వ జాతీయగ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం జరిగింది. పుస్తక పఠనానికి ఉన్నంత ప్రాధాన్యత మరేదానికి లేదన్నారు.

# మూలస్థానేశ్వరునికి కార్తీక పూజలు

### - ఆలయ ఛైర్మన్ చలమారెడ్డి

రామాపురం, నవంబరు 20, ప్రభాతవార్త: ప్రజలు కార్తీక మాసంలో ఎంతో పవిత్రంగా భావించే మొదటి కార్తీక సోమవారం కావంతో మండలంలోని పలు శైవక్షేత్రాలలో కార్తీక పూజలు కేదారేశ్వర వ్రతాలు, నోముల పండగలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆలయ ఛైర్మన్ చలమారెడ్డి ఆధ్వర్యంలో శివలింగానికి అభిషేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు దీపాలు వెలిగించారు. అక్కడికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## విద్యార్థులు పఠానశక్తిని పెంపొందించుకునేందుకు గ్రంథాలయాలు

### - వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవమ్మలు

**- ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు**



గాలివీడు, నవంబర్ 20(ప్రభాతవార్త): విద్యార్థులు పఠనాశక్తిని పెంపొందించుకునేందుకు గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడతాయని వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవమ్మ అన్నారు.

# 9, 10 వార్డుల్లో ఎమ్మెల్యే పర్యటన

జమ్మలమడుగు, నవంబరు 20, ప్రభాతవార్త: జమ్మలమడుగు పట్టణంలోని 9 మరియు 10 వార్డులు కన్నెలూరు సచివాలయం పరిధిలో సోమవారం జమ్మలమడుగు ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి పర్యటించారు. ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రతి గడపకు వెళ్లి సీఎం ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరించి లబ్ధిదారులకు ఎంత మేర మేలు జరిగిందో తెలిపారు. వచ్చే ఎన్నికల్లో సీఎంగా మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని తెలిపారు. అభివృద్ధి మరింత జరుగుతుందని జగన్ ఏపీకి ఎందుకు కావాలో వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ, వైస్‌ఛైర్మన్ సింగరయ్య, కౌన్సిలర్ సలోమి, సీనియర్ నాయకులు రుషికేశవరెడ్డి, కోఆప్షన్ సభ్యులు గజ్జెల లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమణారెడ్డి, బీసీ నాయకులు దంపెట్ల శ్రీను, 11వ వార్డు కౌన్సిలర్ పొచ్చిరెడ్డి ప్రజాప్రతినిధులు, జేసీఎస్ టౌన్ ఇన్‌ఛార్జి వేణు, అమర్‌నాథ్‌రెడ్డి, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం గెలిచింది

రామాపురం, నవంబరు 20, ప్రభాతవార్త: జాతీయ తెదేపా అధ్యక్షుడు, మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేశారు. సోమవారం ఆయనకు రెగ్యులర్ బెయిల్ మంజూరు కావడంతో తెదేపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం ఎన్నో కుట్రలు పన్ని ఆయనను పలు రకాల కేసుల్లో ఇబ్బందులకు గురి చేయాలని సీఎం జగన్ అధికారులను పురమాయించారు. నిజం నిలకడగా తెలుస్తుందన్నది ఇందుకు నిదర్శనమన్నారు. 2024 ఎన్నికల్లో చంద్రబాబునాయుడు సీఎం కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి రామకృష్ణ గౌడ్, మండల మైనార్టీ నాయకులు మహబూబ్ బాషా, సుభాన్ బాషా, తెలుగు యువత అధ్యక్షుడు నియోజకవర్గ మైనార్టీ నాయకుడు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన

### - వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి

గాలివీడు, నవంబర్ 20(ప్రభాతవార్త):
ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలను అమలు చేస్తున్నారని, రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన సాగిస్తున్నారని వైకాపా మండల కన్వీనర్, వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ఎగువగొట్టివీడు గ్రామంలో సోమవారం వై ఏపీ నీడ్స్ జగనన్న కార్యక్రమాన్ని నిర్వహించారు.

# విద్యాసేవల్లో మహమ్మద్‌ఖాన్ బేష్

మదనపల్లె, నవంబర్ 20 ప్రభాతవార్త :
విద్యాసేవలు అందించడంలో మహమ్మద్‌ఖాన్ ప్రశంసనీయమంటూ పోర్డు సంస్థ అధ్యక్షులురాలు లలితమ్మ అన్నారు. సోమవారం వివేకానంద మున్సిపల్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రిచే లైఫ్‌టైమ్ అచ్యూమ్‌మెంటు అవార్డు అందుకొన్న మహమ్మద్‌ఖాన్‌ను ఆమె ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బడిబయట పిల్లలను గుర్తించి వారిని తిరిగి పాఠశాలలో చేర్పించడంలో మహమ్మద్‌ఖాన్ ప్రత్యేక చొరవ చూపుతూంటారన్నారు. ఉర్దూబాషకు, మైనార్టీల విద్యాభివృద్ధికి ఆయన చేసిన సేవలు ఘననీయమన్నారు. మహమ్మద్‌ఖాన్‌ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు చదువులో రాణించాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యాసేవల్లో మహమ్మద్‌ఖాన్ బేష్
## పోర్డు సంస్థ అధ్యక్షురాలు లలితమ్మ

మదనపల్లె, నవంబర్ 20 ప్రభాతవార్త :
విద్యాసేవలు అందించడంలో మహమ్మద్‌ఖాన్ ప్రశంసనీయమంటూ పోర్డు సంస్థ అధ్యక్షులురాలు లలితమ్మ అన్నారు. సోమవారం వివేకానంద మున్సిపల్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రిచే లైఫ్‌టైమ్ అచ్యూమ్‌మెంటు అవార్డు అందుకొన్న మహమ్మద్‌ఖాన్‌ను ఆమె ఘనంగా సత్కరించారు.



## జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగుల్లో నిరాశ మిగిల్చిన జగన్‌రెడ్డి

పీలేరు, నవంబరు 20 ప్రభాతవార్తః పీలేరు జాబ్‌క్యాలెండర్ నోటిఫికేషన్ల గారెడితో నిరుద్యోగులకు మోసం చేస్తూ యువత బతుకుల్లో నిరుద్యోగులకు మోసం చేస్తూ యువత బతుకుల్లో అంధకారం, తీవ్ర నిరాశ మిగిల్చి ఉపాధి లేక తప్పుదోవ పడుతున్న యువత జగన్‌రెడ్డి కు ఓటు అన్న యుదంతో తగిన గుణపాఠం చెప్పాలని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి యువతకు పిలుపునిచ్చారు. పట్టణంలోని బాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ఆర్టీసీ నల్లగుట్ట తదితర ప్రాంతాల్లో పాల్గొని ఇంటింటికి కరపత్రాలు పంచారు.

# ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

చిన్నమండెం, నవంబర్ 20(ప్రభాతవార్త):
చిన్నమండెం పంచాయతీలోని శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేశారు. విద్యార్థులు చదువుతో పాటు వ్యాసరచన, చిత్రలేఖనం, పుస్తక పఠనం ద్వారా ప్రపంచ విజ్ఞానం చారిత్ర్మాతక పరిజ్ఞానం అలవడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ రఘునాధరెడ్డి, జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు, గ్రంధ పాలకుడు ఆంజనేయరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

**క్లాసిఫైడ్ యాడ్ పర్పస్...**
పాస్‌పోర్టు పోయినది..
షేక్ అహ్మద్ బాషా
తండ్రి ఎస్.జబ్బార్
డోర్ నెంబర్ 1171, ఓల్డ్ మసీదు వీధి,
లక్కిరెడ్డిపల్లె(మం), అన్నమయ్య జిల్లా,
పిన్ 516257.
పాస్‌పోర్టు నెంబర్ కె7039024.
దొరికినచో కింది నెంబరుకు తెలపగలరు.
8074813192.